జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## రైతుల నుండి నిరంతరంగా
# ధాన్యం కొనుగోలు జరగాలి

- పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించాలి
- నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి, మహానాడు:** రైతుల నుండి ధాన్యం కొనుగోలు క్రమం తప్పకుండా జరగాలని సీఎంచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్నచిన్న సమస్యలు సాకుగా చూపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ మేరకు మిగతా.. 2లో







# మా ఆస్తులు లాక్కున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం

- రూ.10 కోట్ల విలువైన ఆస్తులను లాక్కున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం
- రూ.38 లక్షల నగదు, ఆస్తి పత్రాలు తీసుకెళ్లిన మాజీ మంత్రి శంకర్ నారాయణ
- వైసీపీ హయాంలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు కేసులు
- సీఎం చంద్రబాబు నాయుడుకి వైసీపీ బాధితుల మొర
- పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన సీఎం... సమస్యల పరిష్కారానికి హామీ
- అన్నక్యాంటీన్‌కు రూ.1 లక్ష విరాళం అందించిన వృద్ధురాలు బేబీ సరోజిని

**అమరావతి, మహానాడు:** గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతల దుర్మార్గాలు, దురాగతాలపై బాధితులు ఒక్కొక్కరు వరుసగా బయటకు వస్తున్నారు. వైసీపీ నేతల అరాచకాలతో తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవించుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రికి... తమపై వైసీపీ మూకలు దుర్మార్గంగా ఎలా దాడులు చేసింది, ఆస్తులు ఎలా దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారనే దానిని బాధితులు వివరించారు. తమకు న్యాయం జరిగేలా చూడలని కోరగా, అన్యాయాలు, అక్రమాలపై విచారణకు హామీ ఇచ్చారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల నుంచి అర్జీలు తీసుకుని తక్షణ సాయంగా పలువురికి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించారు.

### ఎమ్మెల్సీ తలశిల రఘురాంపై ఫిర్యాదు

అధికారాన్ని అడ్డంపెట్టుకుని వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం తమ తండ్రిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, నాటి సీఐ రవీంద్ర, ఏసీపీ హనుమంతు రావుతో బెదిరించి రూ.10 కోట్ల విలువైన తమ ఆస్తులు రాయించుకున్నారని గొల్లపూడికి చెందిన కారెంపూడి అభిరామ్ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తన తండ్రి రవీంద్ర నామినేషన్ వేశారన్న అక్కసుతో లక్ష్యంగా చేసుకుని వేధించి మిగతా.. 2లో



# ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరేలా పాలసీలు

- అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి
- పీ-4 ప్రాజెక్టులతో తగ్గనున్న పేదరికం
- పెద్దల సాయంతో సమాజంలో సమానత్వం
- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో ఒక్కో కుటుంబాన్ని ఒక్కో యూనిట్‌గా తీసుకుని వారి కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టు ప్రభుత్వ పథకాలు అందించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, 1995 తర్వాత అనేక పరిపాలనా పరమైన సంస్కరణలు చేపట్టి మిగతా.. 2లో

## 'మైకా'యస్వాహాపై
# మంత్రి గుస్సా!

- తన పాత నియోజకవర్గంలో ప్రత్యర్థుల తవ్వకాలపై మంత్రి సీరియస్
- ప్రతిష్ఠగా తీసుకున్న మంత్రి
- మీడియాలో కథనం వెనుక ఆయనేనంటున్న టీడీపీ సీనియర్లు




**(మార్తి సుబ్రహ్మణ్యం)**

నెల్లూరు జిల్లాలో కలకలం రేపుతూ, పార్టీ ప్రతిష్ఠను పలచన చేస్తున్న మైకా గనుల వ్యవహారంలో తన ప్రత్యర్థులు చక్రం తిప్పడంపై ఓ సీనియర్ మంత్రి అగ్గిమీద గుగ్గిలమవుతున్నారని తెలుస్తోంది. కొన్ని దశాబ్దాల నుంచి తమ కుటుంబం చక్రం తిప్పిన ఆ నియోజక వర్గంలో, తన రాజకీయ ప్రత్యర్థి రంగంలోకి దిగి మైకా గనుల వ్యవహారంలో పెత్తనం చేయడాన్ని, సదరు మంత్రి గారు సహించలేకపోతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కొన్ని దశాబ్దాలు తన కుటుంబం రాజకీయంగా చక్రం తిప్పి, తమను మంత్రులను చేసిన ఆ నియోజక వర్గంలో.. తమకు ప్రమేయం లేకుండానే తన రాజకీయ ప్రత్యర్థి మైకా వ్యాపారాన్ని శాసిస్తుండటాన్ని, ఆ సీనియర్ మంత్రి జీర్ణించుకోలేకపోతున్నారట. అయితే.. గత ఎన్నికల్లో అందరికంటే ఆయనకే ఎక్కువ నిధులిచ్చిన నెల్లూరు పెద్దారెడ్డితో, నేరుగా ఢీకొనలేక.. సదరు సీనియర్ మంత్రి మౌనంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలుచెబుతున్నాయి.

దానితో తనకు మంత్రి పదవి వచ్చేందుకు సహకరించిన ఓ మీడియా అధిపతికి తన కష్టాల చెప్పుకున్న ఫలితంగానే, మైకాపై కథనం వచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న మిగతా.. 2లో

# వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపు

- నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు సంపూర్ణ సహకారం
- రాజధానిలో నాబార్డు ఐకానిక్ భవనాన్ని యేడాదిన్నరలో పూర్తి
- నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ ప్రకటన... సీఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ భేటీ



**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీనాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పరిచేందుకు పూర్తి మద్ధతిస్తామని అన్నారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబుతో నాబార్డు మిగతా.. 2లో



ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయండి 02



బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.39వేల 7 కోట్లు కేటాయింపు 03



స్మాల్ ఫిష్ సంజయ్..100 కోట్లు దోచిన వ్యక్తి పీవీ సునీల్ కుమార్! 03



రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు 03



పర్యాటకానికి 'జల' సత్వం 04



మంత్రి లోకేష్ చొరవతో ఆర్టీసీ బస్ డ్రైవర్ లోవరాజు సస్పెన్షన్ రద్దు! 04

## మోదీ గుజరాత్‌లో మొదటి ఏడాదిలోనే
# 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా ?

- చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం
- 1లక్ష రెండువేల కోట్లు కాంట్రాక్టర్లు మెక్కితే కేసీఆర్ బుక్కితే కాళేశ్వరం కూలిపోయింది.
- ఒక్కరోజులోనే ఎవరూ అద్భుతాలు సృష్టించరు
- కులగణన లో కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్ ఎందుకు పాల్గొనడంలేదు?
- మీరు బీసీ వ్యతిరేకులా.. బీసీలకు దక్కాల్సిన వాటా ఇవ్వడం ఇష్టం లేదా?
- కులగణనలో పాల్గొనని వారిని సామాజిక బహిష్కరణ చేయండి
- పెద్దపల్లి యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**పెద్దపల్లి:మహానాడు:** గ్రూప్-4 లో ఎంపికైన 8,084 మందికి యువ వికాసం వేదికపై నియామక పత్రాలు అందించడం సంతోషంగా ఉంది. కరీంనగర్ గడ్డపై కాలు పెట్టినప్పుడల్లా ఒక మాట ఇస్తే నిలబెట్టుకుంటారనే నమ్మకాన్ని కలిగించిన సోనియమ్మ గుర్తుకు వస్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి సోనియమ్మ తెలంగాణ కలను సాకారం చేశారు.

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది మన ఉద్యోగాల కోసం. ప్రజలకు ఉపాధి కోసం.. మన ప్రాంత అభివృద్ధి కోసం. పెద్దపల్లి రైతుల కోసం కొట్లాడితే ఆనాడు మా నాయకులను కేసీఆర్ జైల్లో పెట్టారు. ఆనాడు ఏ ప్రాజెక్టుల కోసం కొట్లాడామో, ఆ ప్రాజెక్టులు పూర్తి చేసుకునే అవకాశం మనకు వచ్చింది. రూ.1035 కోట్లతో ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటున్నామంటే అది ప్రజా పాలన వల్లే. మేం కడుపు కట్టుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుంటే, కొందరు వాళ్ల భవిష్యత్ చీకటిమయమవుతుందని ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు. పది నెలల మా పాలనపై వాళ్లు చేస్తున్న విష ప్రచారాన్ని ఈ పది రోజుల్లో తిప్పి కొడదాం. వరి వేసుకుంటే ఉరే అని మాట్లాడిన మిగతా.. 5లో



# గూగుల్ కంపెనీతో రేవంత్ సర్కారు ఒప్పందం

**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ ప్రభుత్వం గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లో దేశంలోని మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (GSEC)ని నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ ముందుకొచ్చింది.

హైదరాబాద్ లో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది. ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (GSEC) ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. ఇది అధునాతన భద్రత మరియు ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా ఉపయోగపడుతుంది. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ మిగతా.. 2లో

# కాంగ్రెస్‌లో అంతేగా.. అంతేగా!

- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పక్కన కాలుమీద కాలేసుకుని కూర్చున్న మేయర్ విజయలక్ష్మి
- సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న వైనం

**(సుబ్బు)**

కాంగ్రెస్‌లో ఎవరి దారి వారిదే. ఎవరికి వారే సుప్రీం. ఎవరికి వారే నాయకులు. అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉండే కాంగ్రెస్ పార్టీలో, ఎవరు ఎవరినీ లెక్కచేయరు. గాడ్‌ఫాదర్లు ఉన్న నాయకుల సంగతయితే చెప్పక్కర్లేదు. ఎవరు ఎవరినీ గౌరవించరు. ఈ ఫొటో చూస్తే అదే అర్థమవుతుంది. మొన్నీమధ్య హైదరాబాద్ కాంగ్రెస్ కార్పొరేటర్లు, నగర, నియోజకవర్గ నాయకులతో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రుల క్వార్టర్స్‌లో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే సభలకు జనసమీకరణ, నామినేటెడ్



పదవులపై సమావేశం నిర్వహించారు.

దానికి జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మిగతా.. 3లో

# ఫోర్స్ జాబితాలో రేవంత్ రెడ్డి సోదరులు

- అది తెలంగాణ రైజింగ్ కాదు అనుముల బ్రదర్స్ రైజింగ్
- తెలంగాణ ఆదాయం ఎటు పోతున్నట్టు? బ్రదర్స్ జేబుల్లోకి వెళుతోందా ?
- అబద్దానికి అంగీలాకు తొడిగితే అనుముల రేవంత్ రెడ్డి అవుతాడు
- అబద్దానికి అంగీలాకు తొడిగితే అనుముల రేవంత్ రెడ్డి అవుతాడు.
- కేసీఆర్‌కి వేయి ఎకరాల ఫామ్ హౌస్ ఉందంటున్న రేవంత్ రెడ్డా? రియల్ ఎస్టేట్ బ్రోకరా?
- కేసీఆర్ కి వేయి ఎకరాల ఫామ్ హౌస్ ఉందంటున్న రేవంత్ రెడ్డా? రియల్ ఎస్టేట్ బ్రోకరా?
- రేవంత్.. నువ్వు చేసిన తప్పులపైన చర్చ జరగాలి
- రేవంత్ బండారం బయటపెట్టేలా రాహుల్ గాంధీకి లేఖ రాస్తా.
- తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వం చేస్తున్న ఆత్మహత్యలన్నీ ప్రభుత్వం చేసినవే
- లక్ష కోట్ల రూపాయలపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- 11 నెలలలోనే రాష్టానికి 1000 కోట్లు ఖర్చు పెట్టే స్థాయికి అనుముల సోదరులు ఎదిగారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ అంటే కెసిఆర్ అంటూ అదే శ్రీరామరక్ష అని దేశవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి పనిచేస్తున్న సామాజిక మాధ్యమ వీరులకు ధన్యవాదాలు.గత ఎడాదికారంగా ప్రభుత్వం అరాచకాలపైన అక్రమాలపైన మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 ||

## రైతుల నుండి నిరంతరంగా
# ధాన్యం కొనుగోలు జరగాలి

మొదటి పేజీ తరువాయి..

ఉండవల్లి నివాసంలో అధికారులతో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఏ ఒక్క చోటా ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట ఉత్పన్నం కాకూడదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావని అన్నారు. నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా చక్కదిద్ది రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన నెలకు కూడా ధాన్యం డబ్బులు రైతులకు అందేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తున్నామని, దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. ధాన్యం సంచుల సమస్యలు కూడా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.

గత ప్రభుత్వం గతేడాది 71,002 మంది రైతుల నుండి 4,43,904 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా....ఈ యేడాది ఇప్పటి వరకు 1,30,580 మంది రైతుల నుండి 9,14,680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలోనే డబ్బులు రైతులకు అందించామని అధికారులు వివరించారు.

## 'మైకా'యస్వాహాపై మంత్రి గుస్సా!

మొదటి పేజీ తరువాయి..

అన్నట్లు... మైకాలో సూత్రధారులెవరన్నదీ తెలిసిన ఆ మీడియా అధిపతి, ఆ విషయాన్ని తెరమరుగు చేసి.. పాత్రధారుడైన నెల్లూరు బెట్టింగ్ రాజాపై మాత్రమే కథనం రాయడం, మరో ఆసక్తికర అంశమని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇదొక ఆర్ట్ ఆఫ్ లివింగ్ అని పార్టీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇదిలాఉండగా.. జగన్ జమానాలో టన్నుకు 7 వేల రూపాయలు కప్పం కట్టించుకుని, ఎగుమతులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, తవ్వకాలు, లైసెన్సులు, ఎగుమతులు రద్దు చేశారు. క్వారీలన్నీ తనకే ఇవ్వాలని, లేకపోతే తాను చెప్పిన ధరకు మైకాను తమకే అమ్మాలని నెల్లూరు బెట్టింగ్ రాజా లక్ష్మణరేఖ విధించడంతో, నెల్లూరు జిల్లాలో మైకా ఎగుమతులు నిలిచిపోయాయి. వీటి వెనుక జిల్లాలో చక్రం తిప్పుతున్న నెల్లూరు పెద్దారెడ్డి ఉన్నారని, ఆయన త్వరలో నిర్మించబోయే ఫ్యాక్టరీ కోసమే బెట్టింగ్ రాజా రంగ స్థలం సిద్ధం చేశారన్న చర్చ పార్టీ వర్గాల్లో బహిరంగంగానే జరుగుతోంది. దానితో 60,70 ఏళ్ల నుంచి మైకా వ్యాపారంలో ఉన్న వారి ఆదాయానికి గండిపడింది. ఈ పరిణామాలు ఆ నియోజకవర్గం నుంచే ఎన్నికయి.. నియోజకవర్గ పునర్విభజనలో దాన్ని కోల్పోయిన ఓ మంత్రి గారికి, ఆగ్రహం తెప్పిస్తున్నట్లు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. పార్టీ నాయకత్వ తీరుపై ఆ మంత్రి గారు, అసంతృప్తితో రగిలిపోతున్నారన్నది పార్టీ వర్గాల సమాచారం.

## వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి
# రుణ పరిమితి పెంపు

మొదటి పేజీ తరువాయి..

చైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశమయ్యారు.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్యరంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నాబార్డు మద్దతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్



జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద పీపీపీ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సీఎం అన్నారు. ఏపీకి ఐఆర్‌డీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్యకార రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కోసం ఎఫ్ఐడీఎఫ్ కింద మంజూరైన రూ.450 కోట్లను వినియోగంపైనా సమావేశంలో చర్చ జరిగింది.

దేశానికి ఆదర్శవంతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని నాబార్డు ఛైర్మన్ అభినందించారు. అంతేకాకుండా అమరావతిలో ఐకానిక్ నాబార్డు భవనాన్ని ఏడాదిన్నరలోనే పూర్తి చేస్తామని నాబార్డు ఛైర్మన్ హామీ ఇచ్చారు. నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ నుండి విజయవాడకు మార్చడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

## గూగుల్ కంపెనీతో
# రేవంత్ సర్కారుతో ఒప్పందం

మొదటి పేజీ తరువాయి..

ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో నిర్మిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్ఫరెన్స్‌లో సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటరును ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని అన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్ మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యోల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయండి

- హైకోర్టులో హరీష్‌రావు పిటిషన్



హైదరాబాద్,మహానాడు: పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని, తనను అరెస్టు చేయకుండా అడ్డుకోవాలని కోరుతూ మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు.చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో హరీశ్ రావుతో పాటు రిటైర్డ్ పోలీస్ అధికారి రాధాకిషన్ రావుపై పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు.

# ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరేలా పాలసీలు

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేశామని చెప్పారు. ఇప్పుడు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అర్హులందరికీ పథకాలు అందించి, పేదరికం లేని సమాజాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత అందించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు.

### పేదరిక నిర్మూలనే లక్ష్యం

అభివృద్ధి-ఆర్థిక రంగాల్లో ప్రజల్ని భాగస్వాములుగా చేస్తేనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద మరిన్ని ప్రాజెక్టులు ప్రవేశపెడితే పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. పీ-4 ప్రాజెక్టుకు రాజధాని అమరావతి నిర్మాణం ఒక ఉత్తమ ఉదాహరణగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలు రాజధాని కోసం భూములు ఇచ్చారని, రాజధాని నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే, ప్రైవేటు సంస్థలు ఇందులో భాగస్వాములు అయ్యాయని.. ఆ విధంగా ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.

అలాగే 'పీఎం సూర్య ఘర్' పథకం కింద ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం కూడా ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్నారు. ప్రతి గృహ వినియోగదారు తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం, ఇందుకోసం ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం, వాటికి సంబంధించి నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థలు చూసుకోవడం.. ఇలా సమిష్టి భాగస్వామ్యం ఉత్తమ ఫలితాలు తెస్తుందని చెప్పారు. ఈ తరహాలోనే మరిన్ని పీ-4 ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు.

### పేదరిక నిర్మూలనకు పెద్దల దాతృత్వం

రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-4 వంటి కార్యక్రమాలు చేపడుతూనే, మరోవైపు సమాజంలో సంపన్నవర్గాల నుంచి సాయం కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. చిన్న సాయంతో-పెద్ద మార్పు సాధించవచ్చనే నమ్మకంతో, ప్రతి సంపన్నులు, కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి తమ దాతృత్వాన్ని చూపేలా వారిని చైతన్య పరచాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. బిల్ %-% మిలిందా గేట్స్ ఫౌండేషన్, అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్, శివ్ నాడార్ ఫౌండేషన్, టాటా ఫౌండేషన్ వంటివి దాతృత్వంలో ముందున్నాయని అలాంటి సంస్థలతో పాటు, ప్రవాసాంధ్రుల సాయం ఇందుకోసం తీసుకోవాలని సూచించారు.

### జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై సమీక్ష :

రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు పెరిగేలా జపాన్, చైనా, ఆస్ట్రేలియా వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు అత్యల్పంగా ఉండటం, వృద్ధుల సంఖ్య పెరుగుతూ - యువత సంఖ్య రోజురోజుకూ తగ్గడం, ఆధారపడి జీవించేవారు ఎక్కువుగా ఉండటంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

### అత్యల్పంగా రాష్ట్ర జనాభా వృద్ధి

రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు 2021 లెక్కల ప్రకారం అత్యల్ప స్థాయికి పడిపోయింది. జాతీయ సగటులో మూడోవంతు మాత్రమే వృద్ధిరేటు నమోదవుతోంది. దేశంలో జనాభా వృద్ధి రేటు 9 శాతం ఉంటే, రాష్ట్రంలో 3.5 శాతం మాత్రమే ఉంది. డటం 2011లో రాష్ట్ర జనాభా వృద్ధి రేటు 7.10 శాతంగా ఉంటే, దశాబ్ద కాలంలో ఇది 3.5 శాతానికి పడిపోయింది. ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు దేశంలో 48 శాతం ఉండగా, రాష్ట్రంలో ఇంకాస్త ఎక్కువుగా 49.10 శాతం మంది ఉన్నారు.

### పెరుగుతున్న వయో వృద్ధుల సంఖ్య

రాష్ట్రంలో 0 %-% 14 ఏళ్ల లోపు చిన్నారులు 20.51 శాతం ఉంటే, 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న వారు 67.10 శాతంగా ఉన్నారు. 60 ఏళ్ల వయసు పైబడిన వారి శాతం 12.40గా ఉంది. రాష్ట్రంలో వృద్ధుల సంఖ్య 2016తో పోలిస్తే 2021 నాటికి పెరుగుతూ వస్తోంది. అటు ఒక్కో కుటుంబంలోని సగటు సభ్యుల సంఖ్య జాతీయ స్థాయితో పోల్చుకుంటే రాష్ట్రంలో తక్కువుంది. దేశంలో ఒక్కో కుటుంబంలో సగటున 4.1 మంది ఉండగా, రాష్ట్రంలో 3.2 మంది మాత్రమే ఉన్నారు.

### సంతానోత్పత్తిలో తగ్గుదల

రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోగా, జీవనకాలంరేటు పెరిగిందని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2020 సంవత్సరానికి గాను సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు 2.0 ఉంటే, ఆంధ్రప్రదేశ్ సగటు 1.5 మాత్రమే ఉంది. దేశంలో కన్నా రాష్ట్రంలో జననాల సంఖ్య గణనీయంగా తగ్గింది. జీవనకాలం కూడా దేశీయ సగటు కన్నా ఏపీలో ఎక్కువే ఉంది. జాతీయ సగటు ఆయుర్దాయం 69 ఏళ్లు ఉంటే, రాష్ట్రంలో ఇది 70 ఏళ్లకు చేరింది. అలాగే శిశుమరణాల రేటులోనూ రాష్ట్రంలో తగ్గుదల కనిపించింది. ప్రతి వెయ్యి శిశు జననాలకు ఐఎంఆర్ దేశంలో 28, రాష్ట్రంలో 24గా నమోదైంది. సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మా ఆస్తులు లాక్కున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం

మొదటి పేజీ తరువాయి..

కేసులు పెట్టి 73 రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దగ్గర అప్పు తీసుకున్న వారిని తిరిగి ఇవ్వనివ్వకుండా అడ్డుకుని రూ.3.5 కోట్లు నష్టపోయేలా చేశారని, ఆర్థిక ఇబ్బందులతో తన తండ్రి గుండెపోటుతో మృతి చెందారని అభిరామ్ కన్నీటిపర్యంతమయ్యారు. తలశిల రఘురాంపై విచారణ చేయిస్తే ఇలాంటి దుర్మార్గాలు ఎన్నో బయటకు వస్తాయని చెప్పారు.

### శంకర్ నారాయణది అదే దారి

వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ బెదిరించి మరీ తమ ఆస్తులను బలవంతంగా లాక్కున్నారని సత్యసాయి జిల్లా, పెనుకొండ మండలం, చంద్రగిరి గ్రామానికి చెందిన జి.మధు సీఎం వద్ద మొరపెట్టుకున్నారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు







చేయగా నాటి సీఐ శ్రీహరి, ఎస్ఐ భాషా తిరిగి తమనే బెదిరించారన్నారు. తనను, తన భార్యను నాలుగు రోజుల పాటు స్టేషన్లో ఉంచి తమ ఇంట్లోని రూ.38 లక్షల నగదు, ఇతర ఆస్తి పత్రాలు తీసుకెళ్లారని చెప్పుకున్నారు. తమకు చెందిన కొంత భూమిని ఎస్ఐ, సీఐ అమ్ముకున్నారని, తగిన న్యాయం చేయాలని కోరారు. చంపావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకున్నందుకు 2022లో తనపై వైసీపీ నేత మైపాడు ప్రసాద్ దాడి చేశారని, తిరిగి తనపైనే కేసులు పెట్టారని నెల్లిమర్లకు చెందిన పి.సురేష్ వివరించారు.

### అన్న క్యాంటీన్‌కు రూ. లక్ష విరాళం

అన్నక్యాంటీన్‌కు గొల్లపూడికి చెందిన వృద్ధురాలు యలమంచిలి బేబీ సరోజిని రూ. 1 లక్షను విరాళంగా అందించారు. ఎప్పటి నుంచో పొదుపు చేస్తూ వచ్చిన సొమ్మును అన్నక్యాంటీన్‌కు విరాళంగా ఇచ్చానన్నారు. ఈ సందర్భంగా సరోజినీని సీఎం అభినందించారు.

# ఫోర్బ్స్ జాబితాలో రేవంత్ రెడ్డి సోదరులు

మొదటి పేజీ తరువాయి..

స్కాంలపైన ప్రజల తరఫున పోరాడిన పార్టీ లీడర్లకి పార్టీ శ్రేణులు అందరికీ అభినందనలు.గతేడాది కాలంగా రేవంత్ డ్రామాలు అయితే రేవంత్ సోదరులు తిరుగుతున్నారు.

ముఖ్యమంత్రి తన తప్పులను తప్పిపుచ్చుకోవడానికి మరోసారి అప్పులనే తప్పుడు కూతలు కూస్తున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో జరగాల్సింది అప్పుల మీద కాదు చర్చ. నువ్వు చేసిన తప్పులపైన చర్చ జరగాలి. ముఖ్యమంత్రిగా పదవి స్వీకారం చేసిన తర్వాత సీఎం పదవికున్న పరువు తగ్గింది. 11 నెలలు పాలనలో అనుముల సోదరులకు మాత్రమే లాభం జరిగింది. 11 నెలలలోనే రాష్ట్రానికి 1000 కోట్లు ఖర్చు పెట్టే స్థాయికి అనుముల సోదరులు ఎదిగారు. ఇదే పరిస్థితి ఉంటే వచ్చే సంవత్సరం ఫోర్బ్స్ జాబితాలో రేవంత్ రెడ్డి సోదరులు చేరుతారు. దివాళా తీసింది రాష్ట్రం కాదు దివాళా కోరు ముఖ్యమంత్రి రావడం రాష్ట్రానికి దారుణం. కొత్త పరిశ్రమల మాట దేవుడెరుగు ఉన్న పరిశ్రమల తరలిపోతున్నాయి. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు గండిపేటలో వేశారు. తెలంగాణ రైజింగ్ అని కొత్త నాటకానికి తెర లేపారు. అది తెలంగాణ రైజింగ్ కాదు అనుముల బ్రదర్స్ రైజింగ్. తెలంగాణ ఫాలింగ్ తెలంగాణ ఫైలింగ్. అబద్ధాలు అసత్యాలు అటెన్షన్ డైవర్షన్ టెక్నికులు మాత్రమే.

మీడియా మేననెజ్ మెంట్ తప్ప 11 నెలల్లో సీఎం చేసింది ఏమిటో చెప్పాలి. నువ్వు చేసిన తప్పులను దాచుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోం, వదిలిపెట్టం. గతంలో ఇండియా షైనింగ్ అన్న వాళ్ళు గతి లేకుంటే నువ్వు కూడా కొట్టుకుపోతావు. కారు పూతలతో కుప్పిగంతులతో రేవంత్ టైం పాస్ చేశారు. నీ శ్వేత పత్రానికి బీఆర్ఎస్ శ్వేత పత్రంతో సమాధానమిచ్చింది. అప్పుల పైన చేసిన అబద్ధాలకు సమాధానాలు చెప్పాం. ఇచ్చిన హామీలు అమలుకు చేయకుండా తప్పించుకునేందుకు అప్పులపై డ్రామాలు.

అప్పుల మీద కాకుండా ఇచ్చిన హామీల అమలుపైన మాట్లాడాలి. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలపైన మాట్లాడాలి. ఎన్నికల ముందు తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలుసని టీవీల ముందు చెప్పావు. నాడు దొంగ మాటలు నేడు కారుకూతలు కూస్తున్నాడు. ఈ ఏడాదిలో ఏంపాలన చేశారో చెప్పండి. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లను తమవి అనే దివాళా కోరుతున్నం రేవంత్ దీ. రేవంత్ ప్రభుత్వం ఇచ్చింది కేవలం 12 వేల ఉద్యోగాలు మాత్రమే.

రేవంత్ బండారం బయటపెట్టేలా రాహుల్ గాంధీకి లేఖ రాస్తా. అశోక్ నగర్ వచ్చి నిరుద్యోగులను నమ్మబలికి మోసం చేశారు. రాహుల్ గాంధీకి తెలిసి దొంగ నాటకాలు ఆడితే ప్రజల ముందు నిలబెడతాం. రేవంత్ రెడ్డి ఎన్ని తప్పుడు కూతలు కూసిన వదిలిపెట్టను. ఇచ్చిన ఉద్యోగాలు, రుణమాఫీ, ఆరు గ్యారెంటీ ల మొదలు అన్ని అబద్ధాలే. రాష్ట్రంలో పాక్షికంగానే అమలు అయింది రుణమాఫీ.

భట్టి విక్రమార్క ప్రకారం కేవలం 11000 డబ్బులు కూడా రైతులకు అందలేదు. డబ్బు సంచులతో దొరికిన దొంగ దొంగ మాటలు మాట్లాడుతున్నాడు. రాష్ట్రంలో నేత కార్మికుల ఆత్మహత్యలు మొదలైనందుకు విజయోత్సవాలా? ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నందుకు విజయోత్సవాలా? ఈ విజయోత్సవాలు చేస్తున్నారు సీఎం సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఎవరు చనిపోయిన అది ప్రభుత్వం చేసిన హత్యనే? అందుకే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆత్మహత్యలన్నీ ప్రభుత్వం చేసినవే. గురుకులాలు, ఆటో డ్రైవర్లు, నేతన్నలు చావులన్నీ ప్రభుత్వ హత్యలే

రాష్ట్రంలో హత్యలు పరంపర కొనసాగింపుగా పాలన చేస్తుంది. గురుకులాల విద్యార్థులను ఎవరెస్టు ఎక్కిస్తే... అవే గురుకులాల విద్యార్థులను పాడే ఎక్కిస్తున్నారు. గురుకులాలకు సరైన నిర్వహణ చేయడం చేతకాక నాపై, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కుట్ర కేసులు పెడుతున్నారు. గురుకులాలను నిర్వహించలేని చేతగానితనానికి సీఎం సిగ్గుపడాలి. రాష్ట్ర అప్పుల పైన రేవంత్ రెడ్డికి గట్టిగా కౌంటర్ ఇచ్చిన కేటీఆర్. విఫల రాష్ట్రం అయితదని చెప్పిన తెలంగాణ వ్యతిరేకుల మాటలను వమ్ము చేస్తూ విజయ తీరాలకు తెలంగాణను చేర్చాం.

కొత్తరాష్ట్రం చిన్న రాష్ట్రమైన తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపాం. దివాళా తీసిందని దివాలా కోరు మాటలు పదేపదే మాట్లాడుతున్నారు.రేవంత్ పరిపాలన చేతకానితనం వల్ల రాష్ట్రం అప్పులపాలైంది. రిజర్వ్ బ్యాంక్, సోషల్ ఎకనామిక్ సర్వే రాష్ట్రం సాధించిన ఆర్థిక ప్రగతికి మైలురాళ్లు. రాష్ట్ర ప్రభుత్వం రూ.100 ఖర్చు పెడితే రూ.74 రూపాయలు కేవలం అభివృద్ధి పనులకు ఖర్చు పెడుతున్నారు. ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రం తెలంగాణ. రూ.100కు రూ.53 ఆర్థిక ప్రగతికి అవైలబుల్ ఉంది.

ఆదాయమంతా అప్పులకే పోతుందని రాష్ట్ర ప్రభుత్వం అనేక అబద్ధాలు చెబుతుంది. రూ.100ల్లో అప్పులకు వడ్డీ రూ.47 రూపాయలు మాత్రమే. 2012లో 364 కోట్లు మాత్రమే రాష్ట్ర రెవెన్యూ సర్కులేషన్ ఉండే 5944 రెవెన్యూ సర్ ప్లస్‌తో అప్పుచెప్పినం. రెవెన్యూ రిసిప్ట్సులో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాం. అప్పుల పేరుతో ఇంకెవరైనా తప్పుడు కూతలు కూయడమంటే బడ్జెట్‌పై అవగాహన లేనట్లే.

రాష్ట్రంలో అన్ని ఖర్చులు పోగా రూ. 5944 కోట్ల మిగులు ఉంది. 7 లక్షల కోట్ల అప్పు అన్నది అతిపెద్ద అబద్ధం. అబద్ధానికి అంగీలాకు తొడిగితే అనుముల రేవంత్ రెడ్డి అవుతాడు. కేసీఆర్ కి వేయి ఎకరాల ఫామ్ హౌస్ ఉందంటున్న రేవంత్ రెడ్డా? రియల్ ఎస్టేట్ బ్రోకరా? సీఎంకు సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నారు

### అప్పులు- అసలు వాస్తవాలు

పెట్టుబడి, సంక్షేమాల కొరకు నేరుగాగా చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమే. బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 6,71,757 అప్పు చేసిందని పదే పదే చెబుతున్నరు. డిసెంబర్ 23నాడు మీరు విడుదల చేసిన శ్వేత పత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారు. రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదు. శ్వేతపత్రంలో క్లియర్ గా మెన్షన్ చేశారు. గవర్నమెంట్ హామీ లేనివి, గవర్నమెంట్ కట్టనివి రూ.59,414 కోట్లని చెప్పారు.

గవర్నమెంట్ హామీ ఉండి, గవర్నమెంట్ కట్టవలసిన అవసరం లేనివి రూ.95,462కోట్లు అని చెప్పారు. మొత్తంగా గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేని అప్పులు రూ.1,54,876కోట్లు.

రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న పాత రూ.72,658కోట్ల అప్పు. ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్స్)ల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు రూ.11,609కోట్లు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రూ.6,115 కోట్ల అప్పు. అన్ని కలిపిన ఈ ప్రభుత్వేతర, పాత అప్పుల మొత్తం రూ. 2,45,258 కోట్లను 6,71,757 కోట్ల నుంచి తీసివేస్తే 4,26,499 కోట్ల నికర బడ్జెట్ అప్పు మిగులుతుంది.

11 నెలల కాలంలో లక్ష కోట్ల అప్పుపైననే . 2024, డిసెంబర్ మూడో తేదీ నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర కార్పొరేషన్ నుంచి 85 వేల కోట్ల అప్పు తీసుకుంది.దీనికి అదనంగా రూ.29,87 కోట్లు వివిధ కార్పొరేషన్లు తీసుకున్నాయి. ఈ లెక్క కేవలం ఆగస్టు నాటి వరకే ఆ తర్వాత కార్పొరేషన్లు తీసుకున్న అప్పుల వివరాలు ప్రభుత్వం మాయం చేసింది.

రేవంత్ రెడ్డి ప్రతినెల రూ.6500 కోట్లు వడ్డీలు, అప్పులు కడుతున్నామని చెప్తున్న మాటశుద్ధ తప్పు. బడ్జెట్ పత్రాల ప్రకారం నెలకి రూ.2900 కోట్ల చొప్పున 12 నెలలకి కడుతుంది రూ.34,730 కోట్లు మాత్రమే. రేవంత్ చెప్తున్నా దాని ప్రకారం నెలకు రూ.3600 కోట్లు ఎక్కడ పోతున్నట్లో కాంగ్రెస్ ప్రభుత్వ చెప్పాలి. ఇది కాకుండా కాగ్ రిపోర్ట్ ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ నాటికి కట్టింది రూ.15,152. నెలకు 2164 కోట్లు మాత్రమే..ఒక్క హామీ నెరవేర్చకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా.. తెలంగాణ ఆదాయం ఎటు పోతున్నట్టు బ్రదర్స్ జేబుల్లోకి వెళుతోందా, ఢిల్లీ పెద్దల ఖజానా నిండుతోందో చెప్పాలి

### రేవంత్ రెడ్డి చేసిన అప్పు ఎక్కడ పోతుంది? ఆంధ్ర ప్రదేశ్ జేబులోకి పోతుందా?

లేదంటే ఢిల్లీకి సంచులలో పోతుందా ? గత 60 సంవత్సరాల్లో రాష్ట్రం చేసిన అప్పుని రేవంత్ రెడ్డి కేవలం 11 నెలలు లక్ష కోట్ల అప్పు చేశారు. 60 ఏళ్ల అప్పుని కేవలం ఒక్క సంవత్సరంలోనే దాటిన రేవంత్. అప్పుల పేరుతో తప్పుడు కూతలు కోస్తూ అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదువ పట్టిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి. పదవులపై మోజుతో ఉపముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని ఏమైనా తప్పు పట్టిస్తున్నారో చూడాలి. రిజర్వు బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చెప్పే లెక్కలకు పొంతనలేదు. ఎవరు చెప్పేలెక్కలు కరెక్టో ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. అప్పులు తెచ్చి మేము ఆస్తులు నిర్మాణం చేశాం. లక్ష కోట్ల అప్పు తెచ్చి నువ్వు ఒక్క ఇటుక అయినా పేర్చలేదు.

కట్టడం పక్కన పెట్టి కూల్చడమే ఏజెండాగా 11 నెలలు పనిచేశారు. కోకా కోలా కంపెనీని ఫోజులు కొట్టి సీఎం ప్రారంభించారు మరి ఈ లక్ష కోట్ల రూపాయలు ఎక్కడ పోయినాయో సీఎం చెప్పాలి. లక్ష కోట్ల రూపాయలపై శ్వేత పత్రం విడుదల చేయాలి. ముసలివాళ్ల పెన్షన్ ఎగ్గొట్టారు.

రైతు భరోసా ఎగొట్టారు. ఆడబిడ్డ మహాలక్ష్మీ ఎత్తగొట్టారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేస్తున్నాను అని చెప్పి మోసం చేశారు. చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం మానుకోవాలి. ఇచ్చిన 420 హామీలను అమలు చేసే ప్రయత్నం చేయాలి. తెలంగాణలో ఇబ్బందుల పాలవుతున్న సబ్బండ వర్గాలను ఆదుకుని భరోసా ఇచ్చే ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రి చెప్పిన అబద్ధాలను నమ్మి సంబరాల పేరుతో గోల్ మాల్ కావొద్దు. మీడియా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి. కాళేశ్వరం లేకుండా రికార్డు స్థాయిలో పంటలు పండించినమని చెప్తున్నా కాంగ్రెస్

80 శాతం మంది రైతులు ఒప్పుకోకుంటే భూసేకరణ చేయవద్దు అన్నాడు. డిపిఆర్ లేకుండా భూసేకరణ చేయొద్దు అని చెప్పిండు. మరి కొడంగల్ లో ఆదానీ వస్తాడా? అల్లుడి కంపెనీ వస్తుందా? తెలవకముందే భూసేకరణ ఎందుకు చేస్తున్నాడు? తొండలు గుడ్లు పెట్టని భూములు అన్న ముఖ్యమంత్రికి గిరిజన అమ్మాయి ఇచ్చిన సమాధానం ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలి. కొడంగల్ నిజాలు బయటకు రావద్దని అక్కడికి ఎవరిని వెళ్ళనీయడం లేదు. రైతులు ఒప్పుకుంటే తీసుకో కానీ ఒప్పుకోకుంటే ఎట్లా తీసుకుంటావు?

ముఖ్యమంత్రి నియంతలా పాలన చేస్తున్నాడు. ఉన్న సిటీని నాశనం చేయకుంటే చేస్తున్నాడు. ఫోర్త్ సిటీ ఎందుకు? నడుస్తున్న ఎస్ఆర్డీపీని నాశనం అవుతుంది. వాటర్ వర్క్స్ పనులన్నీ ఆగిపోయాయి. హైదరాబాద్ నగరాన్ని పూర్తిగా నాశనం చేస్తున్నారని అధికారులే స్వయంగా చెబుతున్నారు. కేవలం భూసేకరణ వల్లనే ఒక నగరాన్ని నిర్మించడం సాధ్యం కాదు. హైదరాబాద్ నగరం ఈ స్థాయికి రావడానికి 400 సంవత్సరాలు పట్టింది.

రేవంత్ రెడ్డికి తెలిసింది కేవలం రియల్ ఎస్టేట్ మాత్రమే. అందుకు మించి పరిపాలన చేయడం చేతకావడం లేదు. రేవంత్ రెడ్డి కుటుంబానికి 500 ఎకరాల కోసమే భూసేకరణ. భూసేకరణ ఎందుకు చేస్తున్నారు కూడా రేవంత్ రెడ్డికి తెలియదు. 15 వేల ఎకరాలు అందుబాటులో ఉన్నప్పుడు.. మళ్ళీ 15 వేల ఎకరాలు ఎందుకు? కొండారెడ్డిపల్లి లో, వెల్దండలో ఉన్న 400 ఎకరాలు భూమిని ఫోర్త్ సిటీకి ఇస్తారా చెప్పాలి? 20 లక్షలకు చొప్పున రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల భూములు ఇస్తారా?

బిఆర్ఎస్ పార్టీ తరఫున మరో ఐదు లక్షల అదనంగా ఇస్తాం? రేవంత్ రెడ్డి భూములు ఇస్తారో లేదో చెప్పాలి. రేవంత్ కుటుంబానికి ఒక నీతి గిరిజనులకు ఇంకొక నీతా? అనే విషయాన్ని చెప్పాలి. క్యాబినెట్ విస్తరణ జరిగితే బాంబులు పేలుతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. క్యాబినెట్ మినిస్టర్ కు ఉన్న పరపతి కూడా ఢిల్లీలో లేదు. అనేక కీలకమైన శాఖలకి మంత్రులు లేకుండా మంత్రివర్గ విస్తరణ చేసే పరిస్థితి లేదు.

నాలుగు సంవత్సరాల తర్వాత సచివాలయం ఎదురుగా రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం స్థానంలో తెలంగాణ తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. దేశంలో అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ తల్లి ఘనంగా గొప్పగా ఉండాలి. పేదరికంలో తాండవించేలా మా తెలంగాణ తల్లి ఉండదు. చూడగానే దండం పెట్టేంత గొప్పగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటది అంత గొప్పగా విగ్రహాలను ఏర్పాటు చేస్తాం. మా తెలంగాణ తల్లి ఘనంగా ఉండేలా చూస్తాం..

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024



# ఉపాధ్యాయుల పరస్పర బదిలీలకు గ్రీన్ సిగ్నల్..!!

**- జీవో 317 దరఖాస్తుల పరిశీలనకు సర్కారు ఆదేశం**

హైదరాబాద్ : ఉపాధ్యాయుల పరస్పర బదిలీలకు రంగం సిద్ధమైంది. పరస్పర బదిలీల కోసం అర్జీలు పెట్టుకున్న ఉపాధ్యాయుల దరఖాస్తులను పరిశీలించి, వారి నుంచి వ్యక్తిగత హామీ తీసుకొని, తదుపరి బదిలీ ఉత్తర్వులు విడుదల చేయడానికి అనుగుణంగా వివరాలు పంపించాలని పాఠశాల విద్య డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు.
దీని ప్రకారం పరస్పర బదిలీలకు అంగీకారం తెలుపుతున్నట్లు ఇద్దరు ఉపాధ్యాయులు తమ పేరు, ఐడీ నంబరు, మొబైల్ నంబరు, హెచ్‌వోడీ వివరాలతో పాటు ప్రస్తుత స్థానిక క్యాడర్, దరఖాస్తు(వెళ్లాలనుకున్న) కొత్త క్యాడర్ వివరాలు పొందుపరిచి, ఇద్దరు ఒకే పత్రంపై సంతకాలు చేసి, అండర్‌టేకింగ్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. జిల్లా విద్యా



శాఖాధికారులు ఆయా ఉపాధ్యాయుల దరఖాస్తులను పరిశీలించి, సమగ్ర వివరాలను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది.





# కాంగ్రెస్‌లో అంతేగా.. అంతేగా!

**మొదటి పేజీ తరువాయి..**

ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ నాయకులకు నామినేటెడ్ పదవులిస్తామని, స్థానిక నాయకులంతా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితోపదేశం చేశారు. ఆ సందర్భంగా నియోజకవర్గ నేతలు తమ ఈతిబాధలు చెప్పుకున్నారు. అంతవరకూ బాగానే ఉంది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఆయన రేవంత్‌రెడ్డి సన్నిహితుడే కాదు. క్యాబినెట్ హోదా ఉన్న వ్యక్తి. అలాంటి హోదా ఉన్న నాయకుడితో భేటీ కోసం, చాలామంది నాయకులు పరితపిస్తుంటారు. ఎలాగూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సమయం ఇవ్వరు కాబట్టి, వేం నరేందర్‌రెడ్డితో తమ ఈతిబాధలు చెప్పుకుంటే, ఆయన వాటిని రేవంత్‌రెడ్డికి చెప్పి.. వాటినికడతేరుస్తారన్నది వారి నమ్మకం. రేవంత్ దృష్టికి వెళ్లేంత సమస్యలు లేకపోతే కమిషనర్, కలెక్టర్‌తో అయ్యే సమస్యలు, ఆయన ఒక ఫోన్ కాల్ చేస్తే పరిష్కారమవుతాయన్న భరోసా ఉంటుంది. ఇక్కడ వ్యక్తుల స్థాయి ఏమిటన్నది కాదు ముఖ్యం. వారి హోదా ఏమిటన్నదే ప్రధానం.

అయితే ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పక్కన, మేయర్ గద్వాల విజయలక్ష్మి కూర్చున్నారు. ఆమె నగర ప్రథమ మహిళ కాబట్టి, ప్రొటోకాల్ ప్రకారం ఆయన పక్కన కూర్చుని ఉండటంలో తప్పేమీ లేదు. కానీ ఓ వైపు వేం నరేందర్‌రెడ్డి సాదాసీదాగా కూర్చుని ఉంటే, విజయలక్ష్మి మాత్రం దర్జాగా కాలుమీద కాలేసుకుని, ఆయన పక్కనే కూర్చోవడం పార్టీ నేతలను విస్మయపరిచింది. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సాదాసీదా వ్యక్తిలా కూర్చుంటే, మేయర్ విజయలక్ష్మి మాత్రం.. తన పక్కన ఉన్నది క్యాబినెట్ హోదా ఉన్న వేం నరేందర్‌రెడ్డి అన్న విషయం గుర్తించకుండా, ఆయనకు కనీస మర్యాద ఇవ్వాలని కూడా లేకుండా, కాలుమీద కాలేసుకుని కూర్చోవడం సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది.

వేం నరేందర్‌రెడ్డికి కెవిపి రామచందర్‌రావు స్థాయి ఉందా లేదా? కెవిపి అంత సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉందా లేదా? ఆయన స్థాయిలో ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్నారా? లేదా? ఆయనంత రాజకీయ అనుభవం ఉందా? లేదా? అన్నది పక్కన పెడితే.. నరేందర్‌రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ సలహాదారు అన్న విషయాన్ని విజయలక్ష్మి మర్చిపోవడమే ఆశ్చర్యం.

నిజానికి వేం నరేందర్‌రెడ్డి, మేయర్ విజయలక్ష్మి కంటే కాంగ్రెస్‌లో సీనియర్. పైగా ఆయన ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యే కూడా. రేవంత్‌తోపాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకుల్లో ఒకరు. అసలు తనకు ఇష్టుడైన నరేందర్‌రెడ్డి కోసమే.. రేవంత్‌రెడ్డి, టీఆర్ఎస్ జమానాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగారు. వేం నరేందర్‌రెడ్డిని గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని.. నాటి ఏపీ సీఎం చంద్రబాబుకు నచ్చచెప్పి, ఆయనను అభ్యర్థిగా బరిలోకి దించారు.

చివరకు నరేందర్‌రెడ్డి కోసమే ఓటుకు నోటు కేసులో ఇరుక్కుని, కేసీఆర్ వేసిన ఉచ్చులో చిక్కుకుని జైలుపాలయ్యారు. తెలంగాణలో మాస్ ఇమేజ్ ఉన్న రేవంత్‌రెడ్డి రాజకీయ జీవితంలో, అదో మాయని మచ్చ. ఓటుకు నోటు కేసు ఇంకా కోర్టులో నడుస్తూనే ఉంది. సీఎం కాకముందు కోర్టుకు హాజరయిన ఆయన, సీఎం అయిన తర్వాత కోర్టుకు హాజరుకావడం లేదు.

సరే కాంగ్రెస్‌ను తన చరిష్మాతో గద్దెనెక్కించి సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. తన మిత్రుడైన వేం నరేందర్‌రెడ్డికి ఎలాంటి అనుభవం లేకపోయినా, ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. ఆ కేసులో ఉన్న మరో వ్యక్తికి ఢిల్లీలో మరో పదవి ఇప్పించారు. అంత ప్రాధాన్యం ఉన్న వేం నరేందర్‌రెడ్డిని లెక్కచేయకుండా, ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి.. ఆయన పక్కన దర్జాగా కాలుమీద కాలేసుకుని కూర్చోవడం, పక్కనే ఉన్న వేం నరేందర్‌రెడ్డి అమాయకంగా ఫోన్ చూసుకునే ఫొటో ఒకటి సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

ఎంత మిత్రుడి కోటాలో ప్రభుత్వ సలహాదారు పదవి దక్కించుకున్నప్పటికీ.. ఆయన క్యాబినెట్ హోదా ఉన్న మంత్రి స్థాయి వ్యక్తి అని గుర్తించకపోతే ఎలా? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఇలాంటివి మామూలే అన్న విషయం పాపం ఆ నెటిజన్లకే తెలిసినట్లు లేదు.

## సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పెందుర్తి వెంకటేష్

హైదరాబాద్,మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణకు రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌ను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా క్యాబినెట్ ర్యాంక్‌తో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి
# రూ.39వేల 7 కోట్లు కేటాయింపు

- బిసి కార్పొరేషన్ ద్వారా పలు స్వయం ఉపాధి పథకాలకు రూ.1977 కోట్లు
- ఆర్థికంగా వెనుకబడిన కులాల సంక్షేమానికి రూ.10,274 కోట్లు కేటాయింపు
- కాపు కార్పొరేషన్ కు రూ.4,647 కోట్లు నిధులు కేటాయింపు
- రాష్ట్ర చరిత్రలోనే ఈఏడాది బడ్జెట్లో బిసిలకు అత్యధిక నిధులు
- ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- బిసి అభ్యర్థుల కోసం 26 జిల్లాల్లో డిఎస్సి ఉచిత కోచింగ్ కేంద్రాలు ప్రారంభమయ్యాయి
- బిసి,ఇబిసి సంక్షేమం,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత

అమరావతి,
రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డిఏ ప్రభుత్వం బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.39వేల 7 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నిధులు కేటాయించిన ప్రభుత్వంగా నిలిచిందని రాష్ట్ర బిసి,ఇబిసి,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.

బుధవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదనేందుకు బిసిల అభ్యున్నతికి ఇంత పెద్దఎత్తున ఈఏడాది నిధుల కేటాయింపే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మంత్రి పేర్కొన్నారు.అదే విధంగా బిసి-ఎ,బి,డి,ఇ వర్గాలకు ఏడు కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలకు రూ.17వేల 319 కోట్లను కేటాయించడం కూడా మంచి శుభ పరిణామమని మంత్రి అన్నారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రూ.1,977.53 కోట్ల సబ్సిడీ రుణాలను అందజేయనున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు.వాటిలో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ (50%) రూ.1,046.76 కోట్లు,ఎన్బిసిఎఫ్డిసి టర్మ్ లోన్ల కింద రూ.129.29 కోట్లు, బ్యాంకు రుణంగా రూ.778.42 కోట్లు,లబ్ధిదారు వాటా(10%)గా రూ.22.96 కోట్లు మొత్తం కలిపి రూ.1,977.53 కోట్లు సబ్సిడీ రుణాలుగా అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.దానివల్ల మొత్తం 1,33,849 మందకి ప్రయోజనం కలగనుందని తెలిపారు.

### 26 జిల్లాల్లో డిఎస్సి ఉచిత కోచింగ్ కేంద్రాలు ప్రారంభమం-త్వరలో సివిల్ సర్వీస్ కోచింగ్ కేంద్రాలు ప్రారంభం:

రాష్ట్రంలోని వివిధ బిసి వర్గాల అభ్యర్థులకు 26 జిల్లాల్లో ఉచిత డిఎస్సి కోచింగ్ కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని మంత్రి సవిత్ పేర్కొన్నారు.అదే విధంగా త్వరలో సవిల్ సర్వీస్ ఉచిత కోచింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

ఆర్థికంగా వెనుకబడిన(%జుబొ%) వర్గాలకు కూడా బడ్జెట్లో అధిక నిధులు కేటాయింపు

రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన(%జుబొ%) వర్గాల వారి అభ్యున్నతికి ఈప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో ఈవర్గాలకు 7కార్పొరేషన్లకు రూ.10,273.80 కోట్లు కేటాయించడం జరిగిందని వివరించారు.ఆవివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.

**వివరాలు రూ.కోట్లలో...**

| క్రసం. | కార్పొరేషన్ | DBT స్కీమ్స్ | ఆర్థిక పథకాలు | బడ్జెట్ కేటాయింపు |
|---|---|---|---|---|
| 1 | కాపు కార్పొరేషన్ | 4,429.20 | 217.80 | 4,646.99 |
| 2 | రెడ్డి కార్పొరేషన్ | 1,862.12 | 64.82 | 1,926.94 |
| 3 | కమ్మ కార్పొరేషన్ | 1,820.78 | 73.90 | 1,894.68 |
| 4 | %జుదీజ% వెల్ఫేర్ | 645.42 | 56.32 | 701.73 |
| 5 | ఆర్యవైశ్య కార్పొరేషన్ | 492.87 | 29.09 | 521.96 |
| 6 | క్షత్రియ కార్పొరేషన్ | 298.95 | 11.94 | 310.88 |
| 7 | బ్రాహ్మణ కార్పొరేషన్ | 248.88 | 21.73 | 270.61 |
| మొత్తం | | 9,798.20 | 475.60 | 10,273.80 |

అంతేగాక కాపు కార్పొరేషన్ మినహా 6 కార్పొరేషన్ల కింద 383.41 కోట్ల సబ్సిడీ



రుణాలు అందజేయనున్నట్లు మంత్రి సవిత వివరించారు.దీనివల్ల 59,309 మందికి లబ్ది కలుగుతుందని చెప్పారు.ఈరుణాల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ(50%) రూ.257.80 కోట్లు, బ్యాంకు రుణం లబ్ధిదారునివాటా రూ.125.61 కోట్లుగా ఉందని తెలిపారు.మొత్తం రూ.383.41 కోట్లు రుణాలుగా అందించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

| క్రసం. | పథకం | లబ్ధిదారులు | మొత్తం(కోట్లలో) |
|---|---|---|---|
| 1. | స్వయం ఉపాధి పథకాలు | 5,879 | 101.86 |
| 2. | వ్యవసాయం అనుబంధ కింద మినీ డెయిరీ యూనిట్ల ఏర్పాటుకు | 1,384 | 69.19 |
| 3. | EWS నిరుద్యోగ యువతతో జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు | 1,001 | 80.16 |
| 4. | EWS మహిళా సాధికారితకు ఫ్యాషన్ డిజైనింగ్/టైలరింగ్‌లో శిక్షణ | 45,772 | 114.43 |
| 5. | మహిళా సాధికారితకు ఈవెంట్ మేనేజ్ మెంట్‌లో శిక్షణ | 1,831 | 9.14 |
| 6. | హాస్పటాలిటీ సెక్టార్‌లో షార్టు టెర్మకోచింగ్ | 3,442 | 8.63 |
| | మొత్తం | 59,309 | 383.41 |

### కాపు కార్పొరేషన్ కు రూ.4,647 కోట్లు నిధులు కేటాయింపు:

ఈఐదేళ్ళ కాలంలో కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగా మొదటి ఏడాది రూ.4,646.99 కోట్లు కేటాయించామని మంత్రి సవిత వివరించారు.కాపు యువత, మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.496.79 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు.ఆవివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మొత్తం రూ.217.79 కోట్లు,బ్యాంకు రుణం రూ.229.25 కోట్లు,లబ్ధిదారుల వాటా రూ.49.75 కోట్లు కలిపి రూ.496.79 కోట్లని మంత్రి సవిత వివరించారు.వివిధ పథకాల కింద అందించే రుణాలు ఈకింది విధంగా ఉన్నాయి.

| క్రసం. | పథకాలు | లబ్ధిదారులు | మొత్తం(కోట్లలో) |
|---|---|---|---|
| 1. | స్వయం ఉపాధి పథకాలు | 13,750 | 432.50 |
| 2. | MSME GROUPS | 130 | 32.50 |
| 3. | కాపు మహిళల సాధికారితకు స్కిల్ డవలప్ మెంట్ ట్రైనింగ్ | 10,000 | 25.00 |
| 4. | చంద్రన్న విద్యోన్నతి డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్ | 2700 | 3.04 |
| 5. | మహిళలకు ఈవెంట్ మేనేజ్ మెంట్ శిక్షణ | 1500 | 3.75 |
| | మొత్తం | 28,080 | 496.79 |

ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో సియం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎంఎస్ఎంఇలు,బిసి కార్పొరేషన్ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలను అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బిసి సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖ కార్యదర్శి పోలా బాస్కర్,ఆశాఖ సంచాలకులు డా.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.





# రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు

- ఆర్యవైశ్యులు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లు కావాలి
- రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ
- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం
- మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 3 వ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:
శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య మాకు ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రి గా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడింది. చుక్కా రామయ్య,ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీ గా మాట్లాడేందుకు నేను భయపడ్డాను.

నీటి పారుదల శాఖ పైన మండలిలో నేను మాట్లాడినప్పుడు, నన్ను తన ఛాంబర్ కు పిలిపించుకొని ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య నన్ను ఆనాడు ప్రోత్సహించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించాలి.పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య నాకు సూచించారు. చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడింది. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయి.

రోశయ్య కుటుంబం రాజకీయాల్లో లేదు. సీఎంగా, గవర్నర్ గా,వివిధ హోదా ల్లో 50 యేళ్ల పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారు. తమిళనాడు గవర్నర్ గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటారు..కాని రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు. నాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజం లా వ్యవహరించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు.

ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నల నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారు. ముఖ్యమంత్రి స్థానం కోసం ఏ నాడు రోశయ్య తాపత్రయపడలేదు. పార్టీ పట్ల ఆయన నిబద్ధత కారణంగానే, క్లిష్ట సమయంలో రోశయ్యను ముఖ్యమంత్రి చేయాలని సోనియా గాంధీ నిర్ణయించారు. రోశయ్య నిబద్ధత కారణంగానే అన్ని హోదాలు ఆయన ఇంటికి వచ్చాయి...

సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కొవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారు. రాష్ట్ర ఆర్థిక ఎదుగుదల ఆర్యవైశ్యుల చేతిలో ఉంది. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లు కావాలి. ఆర్య వైశ్యుల వ్యాపారాలకు ఎలాంటి అనుమతులైనా ప్రభుత్వం సకాలంలో ఇస్తుంది. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తాం.

నేను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం. రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సమాజానికి మంచి స్ఫూర్తి ఇచ్చినట్లైవుతుంది.

## స్మాల్ ఫిష్ సంజయ్...
# 100 కోట్లు దోచిన వ్యక్తి పీవీ సునీల్ కుమార్!

- సంజయ్‌ని సస్పెండ్ చేసిన వారు... సునీల్‌ను సస్పెండ్ చేసే ధైర్యం చేయలేకపోతున్నారా?
- ఉండి శాసన సభ్యుడు, ఏపీ అసెంబ్లీ ఉప శాసనసభ సభాపతి రఘురామకృష్ణంరాజు

ఉండి, మహానాడు:
అగ్ని మాపక శాఖలో అవినీతికి పాల్పడి సస్పెండ్ కు గురైన సిఐడి మాజీ చీఫ్ సంజయ్ కుమార్ స్మాల్ ఫిష్ అని, అగ్నిమాపక శాఖ పూర్వపు డీజీగా వ్యవహరించిన పివి సునీల్ కుమార్ 100 కోట్ల రూపాయలు దోచుకున్నారని ఉండి శాసన సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఉప శాసన సభాపతి రఘురామ కృష్ణంరాజు ఆరోపించారు. సంజయ్ ని సస్పెండ్ చేసిన వారికి, పీవీ సునీల్ కుమార్ ను సస్పెండ్ చేసే ధైర్యం చేయలేకపోతున్నారనే ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ సునీల్ కుమార్ పై సస్పెన్షన్ వేటు వేయడం ఇంకా ఆలస్యం చేయడం ఏమాత్రం సరికాదని ఆయన పేర్కొన్నారు. అగ్నిమాపక దళంలో పివి సునీల్ కుమార్ డిజిగా విధులు నిర్వహించే సమయంలో ఎన్నికల కోడ్ వెలువడిన నాటి నుంచి ముగిసే వరకు ఆఫ్ లైన్ లో ప్రతిరోజూ, ఎన్ని ఫైళ్లకు క్లియరెన్స్ ఇచ్చారో, ఎంత డబ్బు కలెక్ట్ చేశారన్నది చెప్పటం వర్ణనాతీతమని పేర్కొన్నారు.

ఏ ఒక్క అధికారి తనిఖీ చేయకుండానే నిధులను విడుదల చేశారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. పివి సునీల్ కుమార్ అగ్నిమాపక దళ డీజీ హోదాలో పనిచేసిన సమయంలో జరిగిన అవినీతిపై ప్రభుత్వం విచారణ జరిపిస్తుందేమో చూడాలన్నారు. ఎన్నికల కోడ్ వెలువడిన నాటి నుంచి ముగిసిన వరకు ఆఫ్లైన్ లో జరిగిన ఫైళ్ల క్లియరెన్స్ ను పరిశీలిస్తే పీవీ సునీల్ కుమార్ అవినీతి



బాగోతం బయట పడుతుందన్నారు.

### ఆర్ఎస్ఎస్ సభలో పీవీ సునీల్ కుమార్

హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్ ) నిర్వహించిన సభలో ప్రస్తుతం ఏ పోస్టులోను లేని ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పాల్గొన్నారని రఘురామకృష్ణంరాజు తెలిపారు. అంబేద్కర్ ఇండియా మిషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకునిగా ఆయన పాల్గొన్నట్లున్నారని పేర్కొన్నారు. ఐపీఎస్ సర్వీస్ రూల్స్ కు విరుద్ధంగా పీవీ సునీల్ కుమార్ స్థాపించిన అంబేద్కర్ మిషన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ గురించి గతంలో నేను ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశానని తెలిపారు. ఒక ఐపీఎస్ అధికారి విధినిర్వహణలో కొనసాగుతూనే, స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేయడం తప్పని, తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు తెలిపారు. ఆధారాలను సమర్పించినప్పటికీ ఇది నిజమా? అని అప్పటి ప్రభుత్వాన్ని కేంద్రం అడగడం, గత ప్రభుత్వం ఉష్... గప్ చిప్ అంటూ సమాధానం ఇవ్వకపోవడం జరిగిందని తెలిపారు.

**గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆర్ అండ్ బి అధికారులతో వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. వేమూరు నియోజకవర్గం లో ని ఆర్ అండ్ బి రోడ్లుని బాగుచేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.**



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 ||

# భూప్రకంపనలు!

● ఆందోళనలకు గురైన ప్రజానీకం

హైదరాబాద్, మహానాడు: తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు లోనయ్యారు. ఇళ్లు, అపార్టుమెంట్ల నుంచి భయంతో బయటకు పరుగులు తీశారు. ఏపీలోని విజయవాడ, జగ్గయ్యపేట, విశాఖ జిల్లాలోని అక్కయ్యపాలెం సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి, ఖమ్మ, వరంగల్ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి.

హైదరాబాద్ నగర పరిధిలోని హయత్‌నగర్, వనస్థలిపురంతో పాటు రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి




కంపించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, చర్ల, కొత్తగూడెం, మణుగూరు, చింతకాని, నాగులవంచ ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు మూడు సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్టు స్థానికులు పేర్కొన్నారు.






# పర్యాటకానికి 'జల' సత్వం

● జల పర్యాటకం, సాహస క్రీడలకు ప్రాధాన్యం
● హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి జూపల్లి
● జెట్ స్కి పై హుస్సేన్ సాగర్‌లో విహారించిన మంత్రి

హైదరాబాద్, మహానాడు:
రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు జల పర్యాటకం, సాహస క్రీడలకు సరికొత్త రూపు సంతరించుకునే దిశగా సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

జల పర్యాటకం అభివృద్ధిలో భాగంగా హుస్సేన్ సాగర్‌లో అమరావతి బోటింగ్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి జెట్ స్కి పై హుస్సేన్ సాగర్ లో కాసేపు విహారించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... రాష్ట్రంలోని అందమైన పర్యాటక ప్రాంతాలు, పురాతన, చారిత్రాత్మక ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం, జల, సాహస క్రీడల టూరిజానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవలి కాలంలో వాటర్ స్పోర్ట్స్ విపరీతమైన ప్రజాదరణ పొందుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జల పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు జల విహార అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటివనరులను పరిశీలించి పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించే పని ఉన్నామని చెప్పారు.

అంతర్జాతీయ ప్రాముఖ్యత వచ్చేలా కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని సోమశిల బ్యాక్ వాటర్స్, నాగర్జున సాగర్, ఇతర రిజర్వాయర్లు, హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్, తదితర ప్రాంతాలను తీర్చిదిద్దితే రాష్ట్రంలో జల పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పర్యాటక అభివృద్ధి వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని తెలిపారు.

హుస్సేన్ సాగర్‌ను మంచి నీటి సరస్సుగా మారుస్తామని గత పాలకులు ప్రగాల్భాలు పలికారని, కానీ అవి నీటిమూటలుగానే మారాయని అన్నారు. హుస్సేన్ సాగర్ ను నీటిని శుద్ధి చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పర్యాటక రంగాన్ని కూడా గత పదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

సీయం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి, దాని అమలు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు, ఆస్తులు నిరర్థకంగా ఉన్నాయని వాటిని ఉపయోగంలోకి తెచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యంతో పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వానికి వ్యాపారత్మక ధోరణి లేదని, నిరుపయోగంగా ఉన్న వాటిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పీపీపీ మోడల్‌లో మౌలిక వసతుల కల్పిస్తామని అన్నారు.

హుస్సేన్ సాగర్‌లో పెద్దలు, పిల్లలు కలిసి వాటర్ స్పోర్ట్స్ ఎంజాయ్ చేసే విధంగా జెట్ స్కి, కయక్, జెట్ అటాక్, వాటర్ రోలర్ (జాబింగ్)ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మెనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి లోకేష్ చొరవతో ఆర్టీసీ బస్ డ్రైవర్ లోవరాజు సస్పెన్షన్ రద్దు!

● దేవర సినిమా పాటకు డ్యాన్స్ వేసి సస్పెన్షన్ కు గురైన డ్రైవర్
● కుటుంబతో సహా మంత్రిని కలిసి కృతజ్ఞతలు

ఉండవల్లి, మహానాడు:
విధి నిర్వహణలో ఉండగా దేవర సినిమాలోని పాటకు స్టెప్పులు వేసి సస్పెన్షన్ కు గురైన తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. తన సస్పెన్షన్ రద్దుచేయించి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన మంత్రి లోకేష్ ను కుటుంబంతో సహా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా, తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 24న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యలో కర్రల లోడ్ ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సును నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికులకు వినోదం పంచడానికి సరదాగా కాసేపు దేవర సినిమాలోని పాటకు డ్యాన్స్ వేశాడు.

ఇది కాస్తా ఓ యువకుడు వీడియో తీయడంతో వైరల్ అయింది. సోషల్ మీడియాలో డ్రైవర్ లోవరాజు డ్యాన్స్ చూసిన మంత్రి లోకేష్ మెచ్చుకున్నారు. ఈలోగానే నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో లోవరాజును అధికారులు సస్పెండ్ చేశారు. ఇది కాస్తా మంత్రి నారా లోకేష్ దృష్టికి రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా కలుస్తానని మాట ఇచ్చారు. దీంతో లోవరాజు కుటుంబంతో సహా మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా లోవరాజు యోగక్షేమాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని చెప్పారు.

# అదానీ డీల్ రద్దు చేయడానికి బాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు?

● జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే అవి సక్రమం అని ఒప్పుకుంటారా ?
● చంద్రబాబు అదానీ పేరు కూడా ఎత్తడం లేదు
● జగన్‌కి చంద్రబాబు కి ఏమిటి తేడా ?
● జగన్.. మీది అతి తెలివినా? వెర్రితనమా ?
● అదానీ వద్ద జగన్ 1750 కోట్ల ముడుపుల వ్యవహారం పై ఏసీబీకి పిర్యాదు
● బొత్స తీరు పచ్చ కామెర్లు వచ్చినట్లు ఉంది
● నేను నిజంగా పర్సనల్ విషయాలు మాట్లాడితే జగన్ అడుగుకూడా బయట పెట్టడు
● జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నించా
● అదానీతో చేసిన ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి
● బీజేపీని పాతి పెట్టే రోజు త్వరలో వస్తుంది
● ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి

అమరావతి,మహానాడు:
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు అయింది. సిక్స్ మంత్ అయ్యింది..మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ ? అమలు కాదు కదా...విధివిధానాలు కూడా లేవు. సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి జగన్ గారు 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారు. ఆ విషయం చంద్రబాబు కి తెలుసు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే మీరు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు.
రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు? టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు. ఈ ఏడాది గడిచి పోయింది.
15 వేలు ఒక్క బిడ్డకు ఇవ్వలేదు. 15 వందలు ప్రతి మహిళకు ఇస్తాం అన్నారు. మహాశక్తి విధివిధానాలు ఎంటో తెలియదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. 6 నెలలు దాటినా ఉచిత బస్సు పథకం పై చిత్తశుద్ధి లేదు. చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం. 6 నెలల్లో ఎన్ని హామీలు నెరవేర్చారు..సంజాయిషీ ఇచ్చుకోవాలి.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారు. ఈ అంశం అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది.



ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు అదానీ పేరు కూడా ఎత్తడం లేదు.జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్ రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. నా పేరు ఎవరైనా చెప్పారా అంటున్నాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? మీకు వెర్రి పట్టింది అని జనాలు అనుకుంటున్నారు. ఇలాంటి వెర్రి వాడా 5 ఏళ్లు పాలించింది అని అనుకొనే ప్రమాదం ఉంది.

రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారం పక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే...ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొన్నారు ? రాష్ట్రంపై ప్రతి యూనిట్ కి 50 పైసలు అదనం. ఈ 50 పైసలు భారం ప్రజల మీద పడితే చంద్రబాబు కి ఓకే నా ? ట్రాన్స్ మిషన్ చార్జీలు లేవు అని జగన్ అంటున్నారు. కానీ విద్యుత్ శాఖ అధికారులు యూనిట్ కి 1.70 పైసలు దాకా పడే అవకాశం అంటున్నారు.

దీనిపై చంద్రబాబు ఎటువంటి విచారణ చేస్తున్నారు ? ట్రాన్స్మిషన్ చార్జీలు ఉన్నాయా ? లేదా ? చెప్పాల్సిన భాధ్యత చంద్రబాబు పై ఉంది. ప్రతి ఏడాది సోలార్ పవర్ చార్జీలు తగ్గుతున్నాయి. ఒకప్పుడు 10 రూపాయలు ఉండే యూనిట్ ధర ఇప్పుడు 1.99 పైసలు వచ్చింది. ఇంకా తగ్గే అవకాశాలు ఉన్నాయి. చార్జీలు తగ్గుతూంటే మీరు 25 ఏళ్లకు ఎందుకు %ఎశీబ% చేశారు.
జగన్ అధికారంలో వచ్చాకా చంద్రబాబు చేసిన ఒప్పందాలు రద్దు చేశారు. లాంగ్ టర్మ్ ఒప్పందాలు ఉండకూడదు అన్నారు. ఇప్పుడు జగన్ ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశాడు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే... అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు భయపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రం నెత్తిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు మోపారు. 17500 కోట్లు ఈ నెల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ డీల్ పై చంద్రబాబు మౌనం వహిస్తే... ప్రజలు క్షమించరు. వెంటనే డీల్ ను క్యాన్సిల్ చేయండి. అదానీతో చేసుకున్న ఒప్పందాలపై పరిశీలన చేయాలని సెంట్రల్ %జు=జ% కి లేఖ రాస్తున్నాం. ఈ డీల్ పై పరిశీలన చేయాలి.

బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు. పచ్చ కామెర్లు కమ్మినోనికి లోకం అంతా పచ్చగా ఉంటుంది అంట. బొత్స తీరు కూడా ఇలానే ఉంది. నాతో వాళ్లకు పర్సనల్ ఇష్యూ లు ఉన్నాయని అనేది వాళ్ళ భావన. అందుకే నేను మాట్లాడేది కూడా పర్సనల్ అనుకుంటున్నారు. నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయట పెట్టడు. మొత్తం రాష్ట్రాన్ని దోచేశారు.

రుషికొండ ను గొరిగేశారు. కొండ లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యాన్ని, అవినీతిని మాత్రమే నేను ప్రశ్నించా. మద్య నిషేధం అని చెప్పి కల్తీ మద్యం అమ్మారు. ఇది మాట్లాడితే పర్సనల్ అవుతుందా ? ధర స్థిరీకరణ నిధి ఎక్కడ అని అడిగితే పర్సనల్ అవుతుందా ? 1750 కోట్ల ముడుపులు అడిగితే పర్సనల్ అవుతుందా ? వివేకా హత్య మీద మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతుంది?

గంగవరం పోర్టు అమ్మేశారు అంటే పర్సనల్ అవుతుందా ? సోషల్ మీడియా లో సైతాన్ సైన్యం గురించి మాట్లాడితే పర్సనల్ అవుతుందా ? ఇది సోషల్ ఇష్యూ అని నేను అంటే పర్సనల్ అవుతుందా ? ఏది పర్సనల్... వైసిపి నేతలు సమాధానం చెప్పాలి. మీది సిక్ మైండ్ సెట్. జగన్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారు.
నేను ఏపీసీసీ అధ్యక్షురాలు అని నాకు గుర్తుంది. అందరి వైఫల్యాలను ఎత్తి చూపడం నా విధి. ఇది కూడా పర్సనల్ అని అంటే... ఎలా ? సెకి ఒప్పందాల పై మేము వితండవాదం చేయాల్సిన అవసరం లేదు.

రాష్ట్రంలో ఒక కాకినాడ పోర్టు నే కాదు.. అన్ని పోర్టులను రాయించుకున్నారు. కృష్ణపట్నం పోర్టును బలవంతంగా రాయించారు. గంగవరం పోర్టు ను పూర్తిగా అమ్మేశారు. సెకి ఒప్పందాల పై %ాజదీ% కి పిర్యాదు చేస్తాం. కాంగ్రెస్ లో ఏ సీనియర్ నాయకుడు నిరుత్సాహం గా లేదు. ఎవరినైనా బయటకు వచ్చారా ? ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. సీనియర్లు అందరు కలసి ఉన్నారు.సంతోషంగా ఉన్నారు. పదవులు పోయిన వాళ్ళు కొంతమంది ఆరోపణలు చేస్తున్నారు. పదవులు కోల్పోయిన వాళ్ళు ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఉత్తర ప్రదేశ్‌లో రాహుల్, ప్రియాంక గాంధీలను అడ్డుకోవడం దారుణం. సంబల్ లో బీజేపీ అసత్య ప్రచారం చేస్తుంది. 4 గురు ముస్లింలను బీజేపీ పొట్టన పెట్టుకుంది. ఇది చాలా దారుణం. బీజేపీ మత చిచ్చు పార్టీ. మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీ. ఈ దేశంలో ప్రజాస్వామ్యం లేదు.బీజేపీ కి ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదు. గౌరవం ఉంటే ప్రతిపక్ష నేతను ఎందుకు అడ్డుకున్నారు ? బీజేపీని పాతి పెట్టే రోజు త్వరలో వస్తుంది. రాహుల్ గాంధీని అడ్డుకోవడం %ఘజూఎఎ% తీవ్రంగా ఖండిస్తోంది.



# అమృత్‌సర్ స్వర్ణదేవాలయం దగ్గర కాల్పులు!

● శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడిపై హత్యాయత్నం
● అడ్డుకున్న అనుచరులు
● గోడవైపు దూసుకుపోయిన బుల్లెట్
● పోలీసుల అదుపులో నిందితుడు నారాయణ్ సింగ్

పంజాబ్,మహానాడు:
అమృత్‌సర్ స్వర్ణదేవాలయం దగ్గర కాల్పులు చోటుచేసుకున్నాయి. శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడిపై హత్యాయత్నం జరిగింది. సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌పై కాల్పులకు దుండగుడు యత్నించాడు. ఈ దుశ్చర్యను సుఖ్‌బీర్‌సింగ్ అనుచరులు అడ్డుకున్నారు. దీంతో భవనం గోడవైపు బుల్లెట్ దూసుకెళ్ళింది. సుఖ్‌బీర్‌సింగ్‌కు త్రుటిలో ముప్పు తప్పింది. నిందితుడు నారాయణ్‌సింగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## దాతలకు తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనం

తిరుపతి, మహానాడు: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' పథకం దాతలకు తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. అప్పట్లో అనంత స్వర్ణమయం దాతలకు అర్చన అనంతరం దర్శనం కల్పించేవారని.. ఇప్పుడు మార్పులు చేసి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్టు టీటీడీ బోర్డు వెల్లడించింది. దాతలకు ఏడాదికి మూడు రోజులు బ్రేక్ దర్శనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్టు తెలుస్తోంది. కాగా, అనివార్య కారణాల వల్ల 2008లో 'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' పథకాన్ని రద్దు చేసినట్టు టీటీడీ వెల్లడించింది.

# విద్యా ప్రమాణాల మెరుగు కోసం...మెగా పేరెంట్ -టీచర్ మీట్!

● ముఖ్యమంత్రి, హెచ్.ఆర్.డి. మంత్రి బాపట్ల మున్సిపల్ హై స్కూల్ కు రాక
● మౌలిక వసతులు, విద్యా ఫలితాల ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్
● రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడి

అమరావతి, మహానాడు: తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ నెల ఏడోతేదీన మెగా పేరెంట్ – టీచర్‌మీట్‌ను నిర్వహించనున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతారని వెల్లడించారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబంధిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో బుధవారం శశిధర్ పాత్రికేయులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్ – టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులను పెద్ద




ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ – టీచర్‌మీట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన ఢిల్లీలో నిర్వహించారని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లోనే నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

### మౌలిక వసతులు, విద్యా ఫలితాల ఆధారంగా స్టార్ రేటింగ్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో వినూత్నంగా అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు.0–5 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా ఏడాదికి ఏడాది వృద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ గరిష్టంగా 5 స్టార్ రేటింగ్‌లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

### మెగా పేరెంట్ - టీచర్ మీట్‌లో కార్యక్రమాలు

ఈ నెల ఏడో తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా నున్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ – టీచర్ మీట్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 35,84, 621 మంది విద్యార్థులు, 71,60,000 మంది తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మాన వనరుల అభివృద్ధి శాఖ మంత్రితో పాటు ఇతర మంత్రి, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజా ప్రతినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారన్నారు.

విద్యార్థుల సృజనాత్మతకు అనుగుణంగా తయారు చేసిన ప్రత్యేక ఆహ్వాన పత్రాలతో వీరందరినీ ఆహ్వానించనున్నట్టు తెలిపారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుల పండుగ తరహాలో ఎటు వంటి రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం తల్లిదండ్రులు, విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సాధారణ ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో వినూత్నంగా రూపొందించిన స్నేహపూర్వకమైన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలను తల్లిదండ్రులకు వివరిస్తూ వారితో వివరణాత్మకమైన చర్యలు జరుపుతారన్నారు.

సమావేశం ప్రారంభంలో తల్లులకు రంగోలి పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక కార్యక్రమాలను ఉంటాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్.ఎం.సి. సభ్యులు, ప్రజాప్రతినిధులతో బహిరంగ సమావేశాలు జరుగుతాయన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతి నివేదికను చదవడంతో పాటు పాఠశాల మౌలిక వసతులు, విద్యా ఫలితాల ఆధారంగా స్టార్ రేటింగ్ వివరాలను తెలియజేయనున్నట్టు పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలను సేకరించేందుకు ఓపెన్ హౌస్ సెషన్‌ను ఉంటుందని తెలిపారు.

ఇప్పటి వరకూ దాదాపు 900 పాఠశాల్లోని విద్యార్థులకు ఆరోగ్య కార్డులను రూపొందించామని, వాటిని కూడా ఈ సందర్భంగా పంపిణీ చేయనున్నట్టు ఆయన తెలిపారు. తల్లిదండ్రులకు సైబర్ అవగాహన పై చిన్న సెషన్ కూడా నిర్వహిస్తామని, సమావేశం ముగిసిన తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న వారందిరికీ పాఠశాల ఆవరణలోనే ఆ రోజు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు విజయరామరాజు, సర్వశిక్షా అభియాన్ ఎస్.పి.డి. బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024



## ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్ల నిర్మాణం

- మంత్రి నారాయణ

అమరావతి, మహానాడు:

అర్బన్ అథారిటీల ఆధ్వర్యంలో ఎంఐజీ,హెచ్ ఐజీ ఇళ్ల నిర్మాణం... ఈ నెలాఖరు నాటికి అవసరమైన స్థలాలు గుర్తించాలని మూడు యూడీఏల వీసీలకు ఆదేశాలు... భవన,లేఅవుట్ల అనుమతులను సులభతరం చేసామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ఆయన మీడియాతో ఏమన్నారంటే.. యూడీఏల ఆదాయంలో 50 శాతం మున్సిపాల్టీల అభివృద్ధికి కేటాయింపు.

యూడీఏలకు నోడల్ అధికారిగా పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ నియామకం. యూడీఏలకు ఆదాయం వచ్చేలా టూరిజం ప్రాజెక్ట్ లపై దృష్టి సారించాలి.



## యువతకు మిగిలింది విలాపమే

- కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే
- కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ.
- ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మహానాడు:

ఏడాది కాలంలో రాష్ట్రంలో జరిగింది యువ వికాసం కాదు.యువతకు మిగిలింది విలాపమే. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి యువతను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లుగా పబ్లిసిటీ. 55, 143 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కాంగ్రెస్ బడాయి.

ఏడాదిలో కాంగ్రెస్ భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియమాక పత్రాలు ఇస్తూ గొప్పలు. ఇచ్చిన హామీలు మరిచి.. నిరుద్యోగ యువతను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ కు అధోగతే. కాంగ్రెస్ యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూనే ఉంటాం.

జాబ్ క్యాలెండర్ జాడ లేదు. 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదు. కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే. కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధికారం వచ్చాక కూడా అబద్దాలతో కాలం గడుపుతున్నారు. నిజం నిప్పులాంటిది. కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుంది.

## పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్ తోసిపుచ్చిన హైకోర్టు

హైదరాబాద్,మహానాడు:

బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది. కేసులోని మెరిట్స్ ఆధారంగా నరేందర్ రెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ ను పరిశీలించాలంటూ కింది కోర్టుకు సూచించింది. ఈమేరకు తీర్పు వెలువరించింది.

లగచర్లలో ప్రభుత్వ అధికారులపై రైతుల దాడి కుట్రలో నరేందర్ రెడ్డి హస్తం ఉందనే ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన పెట్టుకున్న పిటిషన్ పై హైకోర్టు సానుకూలంగా స్పందించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే, లగచర్ల దాడి ఘటనకు సంబంధించి తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ ఆయన మరోమారు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ పిటిషన్ ను పరిశీలించిన కోర్టు, కేసు కొట్టేయలేమంటూ పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈమేరకు తీర్పు వెలువరించింది.




## రేవంత్, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్ రెడ్డి
# నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు

- సీఎం రేవంత్ రెడ్డి, శివధర్ రెడ్డిపై కేసు బుక్ చేయాల్సిందే
- రేవంత్ దేవుళ్ళ మీద ఒట్లు వేయడం వల్లే రాష్ట్రం లో భూ కంపం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




హైదరాబాద్,మహానాడు:

బంజారాహిల్స్ ఏసీపీ కి పొద్దునే ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారు. నేను పోలీస్ స్టేషన్ వెళ్ళేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారు. సీఐ కూడా వెళ్లి పోయేందుకు ప్రయత్నిస్తే మా పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారు. నేను ఎమ్మెల్యే అని గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారు. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటో కాల్ ఎమ్మెల్యే కు ఉంటుందని సీఐ కి తెలియదా ? ఏ ప్రజాప్రతినిధి కానీ సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారు. చివరకు బంజారాహిల్స్ పి ఎస్ సీఐ కి నా పిర్యాదు నిచ్చి రసీదు తీసుకున్నా. నా ఫోన్ ట్యాప్ అవుతుంది అనేది నా ప్రధాన ఆరోపణ. సీఎం రేవంత్ రెడ్డి ,ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్ రెడ్డి నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు. నేను ఓ మిత్రుడి పార్టీ కి వెళితే శివధర్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేసి అక్కడికి పోలీసులను పంపించారు. నా దగ్గర డ్రగ్స్ పెట్టించి కేసు పెట్టించాలని శివధర్ రెడ్డి ప్రయత్నించారు.

కచ్చితంగా సీఎం రేవంత్ రెడ్డి ,శివధర్ రెడ్డి పై కేసు బుక్ చేయాల్సిందే ..ఎఫ్ .ఐ .ఆర్ .నమోదు చేయాల్సిందే.మా నేత హరీష్ రావు పై బ్రోకర్ రేవంత్ రెడ్డి సూచనతో బ్రోతల్ చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారు. బ్రోకర్ ,బ్రోతల్ లు కేసు పెడితే పోలీసులు హరీష్ రావు పై ఎఫ్ ఐ ఆర్ ఎలా నమోదు చేస్తారు ? హరీష్ రావు పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తే నా కేసు విషయం లో సీఎం రేవంత్ ,డీజీపీ ,ఇంటెలిజెన్స్ ఐజీ పై కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాల్సిందే. నేనిచ్చిన పిర్యాదు పై ఎఫ్ ఐ ఆర్ చేయకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు. మా అగ్ర నేతలందరి ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి. సీఎం రేవంత్ దేవుళ్ళ మీద ఒట్లు వేయడం వల్లే రాష్ట్రం లో భూ కంపం వచ్చింది. సీఎం పాపాల నుంచి ప్రజలను దేవుళ్ళే కాపాడాలి. వచ్చేది మా ప్రభుత్వమే ..చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తున్న పోలీసులపై చర్యలు తప్పవు.

## విలువలు, ప్రశాంత జీవితానికి చిరునామా రోశయ్య

- రాజకీయ ఒడిదుడుకులు, ఉద్యమాలు ఎదుర్కొని ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నారు
- ప్రతిపక్షాల విమర్శలకు సహేతుక సమాధానాలు ఇస్తూ ప్రభుత్వాన్ని నిలబెట్టిన ఘనుడు
- ఆయన నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టం
- దివంగత సీఎం రోశయ్య మూడవ వర్ధంతి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,మహానాడు:

విలువలు, ప్రశాంతతో కూడిన జీవితాన్ని గడిపి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు కొణిజేటి రోశయ్య గారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కీర్తించారు. బుధవారం హైటెక్స్‌లో జరిగిన రోశయ్య మూడవ వర్ధంతి సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. రోశయ్య గారి జీవితం అందరూ అనుకున్నట్టు సజావుగా సాగలేదని, ఆయన రాజకీయంలో అనేక ఒడిదుడుకులు, రాజకీయ ఉద్యమాలకు తట్టుకొని ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారని అన్నారు.

క్రమశిక్షణ, నిజాయితీ విద్యార్థి నాయకుడి నుంచి ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్గా రోశయ్య ఎదిగేందుకు దోహద పడింది అన్నారు. ఆయన ఆర్థిక మంత్రిగా, సీఎంగా ఉన్న సమయంలో ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, చీఫ్ విప్పుగా ఆయన నాయకత్వంలో తనకు పని చేసే అదృష్టం కలిగింది అన్నారు. ఆయన రాజనీతి, సరళమైన భాష, ప్రతిపక్షాల విమర్శలకు సహేతుకమైన సమాధానాలతో ప్రభుత్వాన్ని నిలబెట్టిన విధానం అందరికీ ఆదర్శం అన్నారు. వ్యక్తిగత దూషణలు లేకుండా సమాధానం చెప్పే విధానం రోశయ్య దగ్గర నేర్చుకోవాలి అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధులు వారికి కట్టుబడి పని చేయాలి. పదవికి వన్నెతెచ్చేలా మసులుకోవాలి అని ఆయన పరితపించేవారు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ఆదాయం, ఖర్చులపై ఆయనకు అపార అనుభవం ఉంది, అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఉమ్మడి రాష్ట్రంలో వారికే దక్కింది అన్నారు.

ఆయనకు వ్యవసాయం, వైద్యం గురించి లోతైన అవగాహన ఉందని... ఆచార్య ఎన్.జి.రంగా శిష్యునిగా వ్యవసాయ రంగంపై అవగాహన పెంచుకొని ఆయనకు ప్రియ శిష్యునిగా గుర్తింపు సాధించారని వివరించారు.

ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షునిగా పనిచేసి ఆ తర్వాత అధికార ప్రతినిధి బాధ్యతలో కూడా సమర్థవంతంగా పనిచేయడం అందరికీ ఆదర్శం అన్నారు. అధికార ప్రతినిధిగా ఆయన ప్రతిరోజు పిసిసి కార్యాలయానికి వచ్చి అధికార పక్షాన్ని ప్రశ్నించేవారని, తిరిగి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావడంలో ఆయన కృషి ఎంతో దాగి ఉంది అన్నారు. మహాత్మా గాంధీ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆలోచనలను ఆయన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లారని తెలిపారు

## మోదీ గుజరాత్‌లో మొదటి ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా ?

మొదటి పేజీ తరువాయి..

చరిత్ర కేసీఆర్ ది. వడ్లు పండించండి.సన్నాలు వేయండి మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని చెప్పిన చరిత్ర మాది.

33 జిల్లాల్లో అత్యధికంగా 2 లక్షల ఎకరాల్లో సన్న వడ్లు పండించిన ఘనత పెద్దపల్లి జిల్లాది. 95 శాతం రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్డాయి. తెలంగాణ ఉద్యమమమే ఉద్యోగాల కోసం మొదలైంది. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించి దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం రికార్డు నెలకొల్పింది.

కిషన్ రెడ్డి, బండి సంజయ్ కు సవాల్ విసురుతున్నా.. 25 ఏళ్లలో మోదీ గుజరాత్ లో మొదటి ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా ? చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. అక్షరాల 1లక్ష రెండువేల కోట్లు కాంట్రాక్టర్లు మెక్కితే, కేసీఆర్ బుక్కితే కాళేశ్వరం కూలిపోయింది.

కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో.. మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో లెక్క తీద్దాం రా. కాళేశ్వరం నుంచి చుక్క నీరు లేకపోయినా.. 1 కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ దేశంలోనే రికార్డు సృష్టించింది. 25 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్లు రుణమాఫీ కోసం విడుదల చేసిన చరిత్ర మాది..గుజరాత్ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేశారా ఎవరు చర్చకు వస్తారో రండి. ఇందిరమ్మ రాజ్యంలో స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించాం.

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని కంకణం కట్టుకున్నాం. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే వరకు విశ్రమించేది లేదు. కేసీఆర్ హయాంలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారు. మేం అధికారంలోకి రాగానే యూనివర్సిటీలను బలోపేతం చేసాం. శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్, లా కాలేజీ కావాలని కోరారు... వాటిని ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కనీసం సమస్యలపై ధర్నా చేసుకోలేనంత నిర్బంధాల మధ్య తెలంగాణ పదేళ్లు మగ్గిపోయింది. మేం అధికారంలోకి రాగానే ఇందిరా పార్కు లో ధర్నా చౌక్ లో ధర్నాలు చేసుకునే అవకాశం కల్పించాం.

మా పీసీసీ అధ్యక్షుడు వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారు. పదేళ్లలో హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు. కానీ మా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే విద్యార్థులకు డైట్, చార్జీలు పెంచాం. మళ్లీ నిరుద్యోగ ఆత్మహత్యలు జరుగొద్దనే ఏడాదిలోనే 55వేల ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం. ఒక్కరోజులోనే ఎవరూ అద్భుతాలు సృష్టించరు. .ప్రజలు మాకు ఐదేళ్లు అవకాశం ఇచ్చారు. పది నెలలు కూడా ఓపిక పట్టకుండా దిగిపో దిగిపో అంటున్నారు.. వాళ్ల దుఃఖం దేనికో అర్థం కావడంలేదు.



పదేళ్లు సీఎం గా, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవంతో కేసీఆర్ ముందుకు వచ్చి సూచనలు ఇవ్వాలి.రండి అసెంబ్లీకి వచ్చి సూచనలు ఇవ్వండి. ఎకరానికి కోటి ఎలా సంపాదించిన మీ అనుభవాన్ని ప్రజలకు వివరించండి. కులగణనలో కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్ ఎందుకు పాల్గొనడంలేదు? మీరు బీసీ వ్యతిరేకులా.. బీసీలకు దక్కాల్సిన వాటా ఇవ్వడం ఇష్టం లేదా? బీసీ సంఘాలు ఆలోచన చేయండి.. కులగణనలో పాల్గొనని వారిని సామాజిక బహిష్కరణ చేయండి.

## గురుకుల విద్యార్థుల గోస ప్రభుత్వానికి పట్టదా?

- ఒకప్పుడు తెలంగాణ గురుకుల పాఠశాలలో సీటు కోసం ఎగబడ్డ తల్లిదండ్రులు
- నేడు గురుకుల పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటే భయపడే పరిస్థితి
- బీఆర్ఎస్ నేత ఏనుగు రాకేష్‌రెడ్డి




హైదరాబాద్,మహానాడు:

కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యార్థులు పాఠశాలలో కంటే ఆసుపత్రులలోనే ఎక్కువ ఉంటున్నారు. మనదైతే మంగళవారం మంది అయితేఆదివారం అనే తీరులో ముఖ్యమంత్రి ఎందుకు ప్రవర్తిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమ అరెస్టులపై ఎప్పటికప్పుడు గొంతు చించుకున్న ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎందుకు ఈ అక్రమ అరెస్టులు నిర్బంధాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వంగా మీరు గురుకుల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైతే ప్రధాన ప్రతిపక్షంగా టిఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో విద్యార్థుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తే ఎందుకు ఉలిక్కిపాటు ఎందుకు? ఎందుకు ఈ అడ్డగింతలు నిర్బంధాలు అరెస్టులు? గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించే సత్తా లేని ప్రభుత్వం అక్రమ అరెస్టులతో కాలం వెళ్లదీస్తుంది. ఒకప్పుడు తెలంగాణ గురుకుల పాఠశాలలో సీటు కోసం ఎగబడ్డ తల్లిదండ్రులు నేడు గురుకుల పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటే భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరెస్టు శిఖరాలను అధిరోహించిన గురుకుల విద్యార్థులు కాంగ్రెస్ పాలనలో కలుషిత ఆహారం తిని హాస్పటల్ బెడ్డులు ఎక్కుతున్నారు.

రాష్ట్రంలో ఏదో ఒక మూల అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్ లో పాలవుతుంటే రాష్ట్ర మంత్రివర్గం ప్రభుత్వ యంత్రాంగం ముఖ్యమంత్రి విజ యోత్సవ సంబరాల పేరిట ప్రభుత్వ సొమ్ముతో జల్సా చేస్తుంది ప్రపంచస్థాయి విద్యాలయాలు నెలకొల్పుతాననిప్రగల్భాలు పలికిన ముఖ్య మంత్రి కనీసం ఉన్న గురుకులాలనే కాపాడలేని పరిస్థితిలో ఉన్నాడు

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయి విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఇంతవరకు సంక్షేమ శాఖ మంత్రి విద్యాశాఖ మంత్రిని ఎందుకు నియమించలేక పోయారు.? ఢిల్లీకి హైదరాబాద్ కు తిరగడానికి మీకు సమయం సరిపోయిందా లేక ఢిల్లీకి డబ్బు మూటలు మోసే పనులు మంత్రివర్గాన్ని పూర్తిగా విస్తరించే పనిని మర్చిపోయారా.?

## మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇవ్వాల్సిందే

- గత 12 నెలల కాలానికి గానూ బాకీ పడ్డ రూ 30 వేలు చెల్లించాలి
- రేవంత్ సీఎం అయిన తర్వాత ఆరు నెలల పాటు ఒక్కప్రాజెక్టు లో స్పూన్ మట్టి కూడా తియ్యలేదు
- నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు
- ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నా
- రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు
- తెలంగాణ జాగృతి ఉమ్మడి వరంగల్, నిజామాబాద్ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,మహానాడు:

అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు.




ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు.

బుధవారం నాడు తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు. ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని స్పష్టం చేశారు. “మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సీఎం బాకీ ఉన్నారు. రూ. 2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదు. ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ. 24 వేలు సీఎం బాకీ పడ్డారు. వీటన్నింటిపై మనం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.”

మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతారని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. “నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు కాదా ? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నాను” అని వ్యాఖ్యానించారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు.

ఏ హాస్టల్ లో ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగి చనిపోయినా అక్కడికి వెళ్లి ఆ అన్యాయాన్ని ప్రశ్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా వస్తున్న సామాజిక మార్పులను పరిగణలోకి తీసుకొని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం అంశాన్ని తీసుకున్నాము అని వ్యాఖ్యానించారు. గతంలో ప్రారంభించిన కార్యచరణను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. అనేక వర్గాల నుంచి తమకు మద్దతు వస్తోందని చెప్పారు కేసీఆర్ స్ఫూర్తితో, ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ ఏర్పడిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అనేక సామాజిక అంశాలపై తెలంగాణ జాగృతి ఉద్యమించిందని తెలిపారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం పోరాడి సాధించామని గుర్తు చేశారు. 16 రాజకీయ పార్టీలను ఒప్పించి మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడానికి కృషి చేశామని స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 ||

# అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు తీసిన వ్యక్తి జగన్!

- దళితుల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదు
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి, మహానాడు:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భ్రమలో బతుకుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.... గత ప్రభుత్వం ఫీజులు బకాయిలు పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెట్టింది. వైసీపీ హయాంలో ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేదని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలు రాయనివ్వలేదు. ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మేం చర్యలు తీసుకున్నాం.

కమీషన్ల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు. అవినీతి, కమీషన్లలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు తీసిన వ్యక్తి జగన్... కమీషన్ల గురించి జగన్ మాట్లాడుతుంటే వైసీపీ కార్యకర్తలే నవ్వుకుంటున్నారు. దళితుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదు. దళిత శాసన సభ్యులపైనే జగన్ దాడి చేయించారు. వైసీపీ పాలనలో దళితులకు శిరోముండనం చేశారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేశారు. అలాంటిది ఇప్పుడు దళితుల గురించి మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. జగన్మోహన్ రెడ్డి ఇప్పుటికైనా వాస్తవాలు గ్రహించాలి.. భ్రమలో ఉంటే పూర్తిగా పతనం అవుతారని మంత్రి అన్నారు.

# ఇళ్ల పట్టాల్లో అవకతకవలను నిగ్గు తేలుస్తాం!

- రెవిన్యూ సదస్సుల్లో అక్రమాల లెక్క తీస్తాం
- అనర్హులకు కేటాయించిన ఇళ్ల పట్టాలను స్వాధీనం చేసుకుంటాం
- లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన
- అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారంగా రెవిన్యూ సదస్సులు
- 33 రోజులు పాటు సదస్సులు
- ఆ తర్వాత 45 రోజుల కాల వ్యవధిలో పిర్యాదులకు పరిష్కారం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**మంగళగిరి, మహానాడు:**
అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకే ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17,564 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకపోగా వారి స్వార్థం కోసం, భూములను ప్రజల నుండి లాగేసుకునేందుకోసం మరిన్ని సమస్యలను కల్గించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో భూ వివాదాలు నెలకొన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారని చెప్పారు.

అందులో భాగంగా ప్రజల సమస్యలను తీర్చేందుకు రెవెన్యూ సదస్సులు కూడా నిర్వహించాలని నిర్ణయించామని, ఈనెల ఆరో తేదీన ఈ సదస్సులు ప్రారంభమై 33 రోజుల రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో జరుగుతాయని చెప్పారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సీసీఎల్ఎ కార్యాయలంలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూ వివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు. ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు.

గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు నావి



అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదని, అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద కుంభకోణం జరిగిందని అర్థమౌతోందన్నారు. వైసీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను కట్టబెట్టినట్టు తెలుస్తోందని, వీటన్నింటిపైన రెవెన్యూ సదస్సుల్లో చర్చించి లబ్దిదారుల జాబితాలను వెల్లడించి అనర్హులను తేలుస్తామని చెప్పారు. అనర్హులుగా తేలిన వారి నుండి ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాల అంశంలోనే కాక అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ చేసిన వాటిల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనేది కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

లీజు భూములు, కేటాయింపు భూములు ఆ గ్రామంలో ప్రయోజన కరంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తామని, వాటిల్లోను అక్రమాలు జరిగితే వాటిని తిరిగి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సామన్యుల భూములను అక్రమంగా 22ఏ లో చేర్చారా లేదా అనే అంశాన్ని కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలిస్తామని, ఎవరైనా నష్టపోతే వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే బలవంతంగా సామన్యుల నుండి ఎవరైనా భూములు లాక్కున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుపైన కూడా రెవెన్యూ సదస్సుల్లో చర్చిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# అమరావతిలో రూ.11,467 కోట్ల పనుల టెండర్లకు గ్రీన్ సిగ్నల్!

- సీఆర్డీఏ అథారిటీ ఆమోదం!
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 41వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం
- భవనాలు, రోడ్లు, మౌలిక వసతులు చేపట్టేందుకు అనుమతులు
- ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా మూడేళ్లలో రాజధాని పూర్తి
- అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి నారాయణ



**అమరావతి, మహానాడు:** రాజధాని అమరావతిలో కీలక పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదం తెలిపింది... మొత్తం 11,467 కోట్ల మేర పనులకు అథారిటీ ఆమోదం తెలిపినట్టు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం సీఆర్డీఏ 41వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారాయణ, సీఎస్ నీరబ్ కుమార్ తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. మొత్తం 23 అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. అథారిటీ తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు.

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మూడు ముక్కలాట తో అమరావతిని నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి విషయంలో పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నామని, సీఎం అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో 11,467 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచేందుకు నిర్ణయించామని తెలిపారు. సీడ్ కేపిటల్ లో నిర్మించే 360 కిమీల ట్రంక్ రోడ్లలో 2498 కోట్లతో కొన్ని రోడ్లకు పనులు ప్రారంభానికి ఆమోదం తెలిపింది. వరద నివారణ కు 1585 కోట్లతో పాల వాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి నిర్ణయించాం. గెజిటెడ్, నాన్ గెజిటెడ్,క్లాస్ -4, ఆల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్ లలో రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు 3859 కోట్లకు అనుమతి ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. వీటితో పాటు హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ కు అథారిటీ ఆమోదం తెలిపిందని మంత్రి నారాయణ చెప్పారు. ఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామన్నారు.

ఇక అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ లోని 5 ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ,హై కోర్టు భవనాలు డిజైన్లకు ఇప్పటికే టెండర్లు పిలిచామని.... ఈనెల 15 నాటికి డిజైన్ల టెండర్లు పూర్తవుతాయన్నారు. డిసెంబర్ నెలాఖరుకు ఆయా భవనాల నిర్మాణాలకు కూడా టెండర్లు పిలుస్తామన్నారు. సీఎం చంద్రబాబు పిలుపుతో కేవలం 58 రోజుల్లో రైతులు 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని, అలాంటి రైతులను గత ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. అథారిటీ మొత్తం 23 అంశాలను ఆమోదించినట్టు వెల్లడించారు.







# అక్రమకేసులు, భూ సమస్యలపై ఫిర్యాదులు

- గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందంటూ హెల్త్ అసిస్టెంట్స్, సీఆర్ ఎమ్ టీచర్స్ ఆవేదన

**మంగళగిరి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయానికి బుధవారం అర్జీదారులు పోటెత్తారు. పలు సమస్యలపై అర్జీలు ఇస్తూ తమ విన్నపాలను నేతలకు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు వారి నుండి వినతులు స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్, ఎన్విరాన్మెంట్ మెనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొలంరెడ్డి దినేష్ రెడ్డిలు అర్జీల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- తమ గ్రామంలో శ్రీనివాసులు అనే వ్యక్తి చనిపోతే.. అతని మరణానికి తనకు సంబంధం ఉందంటూ తనను అక్రమ అరెస్ట్ చేసి చెయ్యని తప్పునకు 58 రోజులు జైల్లో పెట్టారని.. దీనిపై సీఐడీతో విచారణ చేపట్టాలని.. అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అలాగే తన పొలంలోని పంటను ధ్వంసం చేసి రూ. 10 లక్షల ఆస్తి నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం హొసూరు గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.





- విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం నీలంరాజు పేట గ్రామానికి చెందిన మురళి విజ్ఞప్తి చేస్తూ.. చంపావతి నదిని ఆనుకుని ఉన్న ఊటబావి పక్కన వైసీపీ నేత మైపాడు ప్రసాద్ అర్ధరాత్రుల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని.. దాంతో నీటి నిల్వలు పడిపోయి..గ్రామల్లో మంచినీటి సమస్య ఏర్పడుతుందని.. ఆ భావి ద్వారా 11 గ్రామాలకు తాగునీరు అందుతుందని.. అక్రమ ఇసుక తవ్వకాన్ని ప్రశ్నించినందుకు తమపై దాడికి వచ్చాడని.. అతనిపై చర్యలు తీసుకొవాలని నేతలకు ఫిర్యాదు చేశారు.
- ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం సానికవరం గ్రామంలో తమకు భూమి ఉందని.. దాన్ని కబ్జాదారులు ఆక్రమించి సాగు చేసుకుంటుంటే కోర్టుకు వెళ్లగా సాగు చేసుకోకుండా స్టే ఆర్డర్ ఇచ్చిందని.. అయినా కబ్జాదారులు భూమిని దున్ని సాగు చేసుకుంటు న్నారంటూ వారిపై చర్యలు తీసుకోవాలని సునిపెంటకు చెందిన ఆర్. డి ప్రకాష్ అనే ఫిర్యాదు చేశారు.
- ప్రగతిశీల మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ పలువురు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని.. సర్ ప్లస్ స్టాఫ్ పేరుతో తమను తాము చేస్తున్న ఉద్యోగ ప్రాంతాలనుండి సుమారు 200 కిలోమీటర్ల దూరంకు బదిలీ చేశారని.. నేటికి తమను తమ స్వస్థానాలకు ట్రాన్స్ఫర్ చేయకోవడంతో తీవ్ర ఇబ్బంది పడలాల్సి వస్తోందని ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



- గత ప్రభుత్వంకు వ్యతిరేకంగా ధర్నా చేసి మాట్లాడినందుకు తమకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని.. 11వ పీఆర్సీ ప్రకారం పెరగాల్సిన 23% శాలరీ పెంపుదలను అడ్డుకుందని.. దయచేసి తమకు కూటమని ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు సీఆర్ ఎమ్ టీచర్లు విజ్ఞప్తి చేశారు.

# కూటమి సర్కారు పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండ, మహానాడు:** కూటమి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో జరిగిన భూకబ్జాలు, అక్రమాలు సరిచేయడంతో పాటు ఇకపై ఎవరైనా పరాయివాళ్ల భూములపై కన్నేయాలంటేనే భయపడేలా సమగ్ర భూకబ్జాల నియంత్రణ చట్టం కూడా తీసుకు వచ్చిందన్నారు. ఈ మేరకు వినుకొండ తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీవీ మాట్లాడారు. వైసీపీ భూ ఆక్రమణలు, రెవిన్యూ రికార్డుల్ని అస్తవ్యస్తం చేసిందని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ నెల 6 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రెవెన్యూ అధికారులే స్వయంగా గ్రామాలకు వస్తున్నారని, ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలని, వచ్చిన ఫిర్యాదులపై 45 రోజుల నిర్దుష్ట కాలవ్యవధిలో మీ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, లగడపాటి వెంకట్రావు, పీవీ సురేష్ బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ ముష్కరులపై హిందూ సంఘాల ఫైర్!

- జిహాదీలనే వెనకేసుకొస్తున్న కాంగ్రెస్ పార్టీ

**విజయవాడ, మహానాడు:**
హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడుల ను నిరసిస్తూ విజయవాడ మహా నగరంలో భారీ ర్యాలీ జరిగింది. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో కాషాయ జెండా లు చేతబూని జై శ్రీరామ్,హరే కృష్ణ హరే హరే అంటూ నినదించారు. బంగ్లాదేశ్ హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ దగ్గర నుండి కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ... కొంతమంది సెక్యూలర్ హిందువుల వల్లనే హిందువుల కు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బంగ్లాదేశ్ లో పార్లమెంట్ ఉంది, రాజ్యాంగం ఉంది, న్యాయవ్యవస్థ ఉంది, సైన్యం ఉంది, పోలీస్ వ్యవస్థ ఉంది. పత్రికా వ్యవస్థ ఉంది. న్యూస్ ఛానల్స్ కూడా ఉన్నాయి. హిందూ అమ్మాయిలను వారి తల్లదండ్రుల కళ్ల ముందే అత్యాచారం చేస్తున్నారు. భార్యలను భర్తల కళ్ల ముందే రేప్ చేస్తున్నారు. తల్లులను వారి పిల్లల కళ్లముందే అత్యాచారం చేస్తున్నారు. జిహాదీ నరరూప రాక్షసులను ఎవరూ ఆపడం లేదు..! కనీసం మాట్లాడటానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. సర్వేజనా సుఖినో భవంతు అని ప్రపంచానికి ఆదర్శంగా ఉన్న భారతదేశంలో కేవలం భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ లాంటి హైందవ ధర్మ సంస్థలు మాత్రమే బంగ్లాదేశీ హిందువుల కోసం తమ గళం వినిపిస్తున్నాయన్నారు.

ఎక్కడో పాలస్థీనాలో తీవ్రవాదులపై దాడి జరిగితే తమ ఇంట్లోవాళ్లు చచ్చినట్టు బాధపడుతూ, గొంతుచించుకొని ఏడ్చే కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు, మిత్రపక్షాలు కూడా హిందువుల కోసం ఒక్క మాట మాట్లాడడం లేదని దుమ్మెత్తిపోశారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ఫల్గుణ దాస్




మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువుల పరిస్థితి దయనీయం గా ఉంది. దేశం లో ని అన్ని రాజకీయ పార్టీలు హిందువుల కోసం గళం విప్పాలని డిమాండ్ చేశారు. నగరంలోని హిందూ సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన లు కొనసాగుతాయని అన్నారు.

భారతదేశంలో కూడా జిహాదీ టెర్రరిస్టులు గతంలో ఎంతో మంది హిందువులను హతమార్చినా పట్టించుకోలేదు..! కానీ భవిష్యత్తులో భారతదేశంలో కూడా బంగ్లాదేశ్ లాంటి పరిస్థితులు వస్తే దేశంలోని కాంగ్రెస్ పార్టీ, వారి మిత్రపక్ష పార్టీలు అన్నీ కూడా జిహాదీలకే సపోర్ట్ చేస్తాయి, జిహాదీలనే వెనకేసుకొస్తాయని ఆరోపించారు. మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రషీద్ అల్వీ అనే ఒక జిహాదీ “బంగ్లాదేశ్ లాంటి పరిస్థితులు ఇండియాలో జరిగితే మీరు ఏం చేస్తారు” అని బహిరంగంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. కాబట్టి ఇప్పటికైనా మారండి కళ్లు తెరవండి అప్రమత్తంగా ఉండండని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్ స్వామిజి, సానా శ్రీనివాసరావు, అడ్డూరి శ్రీరామ్, చక్రధర్, అవ్వారు బుల్లబ్బాయి, సాతినేని యామిని, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పంచమి తీర్థానికి ఏర్పాట్లు పూర్తి

- శ్రీవారి సారె ఊరేగింపు మార్గం పరిశీలన
- భక్తులు సేద తీరేలా విశ్రాంతి కేంద్రాలు
- భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, మంచినీరు, పాలు ఏర్పాటు
- ప్రత్యేక క్యూలైన్ల ద్వారా పుష్కరిణిలోకి భక్తులను పంపేలా ఏర్పాట్లు
- టీటీడీ ఈవో శ్యామలరావు



**తిరుపతి, మహానాడు:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఈ నెల ఆరోతేదీన జరుగనున్న పంచమి తీర్థానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో జె.శ్యామలరావు చెప్పారు. అలిపిరి నుండి శ్రీవారి సారే ఊరేగింపు మార్గాన్ని ఈవో టిటిడి జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు తదితర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ పంచమి తీర్థం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి సారే ఊరేగింపుగా అలిపిరి చేరుకుంటుందన్నారు. అలిపిరి నుండి కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామ స్వామి ఆలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, తిరుచానూరులోని పసుపు మండపం, అమ్మవారి ఆలయాన్ని తీసుకుని వచ్చి పూజలు నిర్వహిస్తామన్నారు. తరువాత పంచమి తీర్థ మండపనికి వేంచేసి అమ్మవారికి అభిషేకం నిర్వహించనున్నట్టు తెలిపారు.

పంచమి తీర్థం నిర్వహణకు అవసరమైన ఇంజినీరింగ్ పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. భక్తులు వేచి ఉండేందుకు నాలుగు ప్రాంతాలలో షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి నుండి తిరుచానూరుకు వచ్చే మార్గంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద, జడ్పీ హైస్కూలు, పూడి రోడ్డులో, తిరుచానూరు రోడ్లలో ఏర్పాటుచేసిన క్యూలైన్లలో భక్తులు వేచి ఉండేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. భక్తులు వేచి ఉండటానికి ఏర్పాటు చేసిన షెడ్లులో అన్నప్రసాదం, అల్పాహారం, బాదంపాలు, మంచినీరు అందిస్తామన్నారు. మహిళలకు పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు, తిరిగి వెళ్లేందుకు గేట్లు, బారీకేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండడంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పోలీసులతో సమన్వయం చేసుకుని కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రతి ఏడాది పంచమి తీర్థంకు విచ్చేసే భక్తుల సంఖ్య పెరుగుతూ ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు.

పద్మపుష్కరిణిలో ఉదయం 12 గంటలకు చక్రస్నానం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్టు ఈవో తెలిపారు. పంచమి తీర్థం ప్రభావం రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనంతో వ్యవహరించి పుణ్యస్నానాలు ఆచరించాలన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ, ప్రతి భక్తుడికి ఎలాంటి అసౌకర్యం కులగకుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అలిపిరి నుండి తిరుచానూరులోని పసుపు మండపం వరకు శ్రీవారి సారే ఊరేగింపుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భక్తులు వాహనాల పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు ఉపయోగించుకొని పుష్కరిణిలో పవిత్ర స్నానం చేసుకుని అమ్మవారి దర్శనం చేసుకోవాలన్నారు.

అంతకుముందు ఈవో, జిల్లా ఎస్పీ, టీటీడీ ఉన్నతాధికారులతో కలిసి అలిపిరి, కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం, ఆర్టీసీ బస్టాండ్, తిరుచానూరులోని పసుపు మండపం, నవజీవన్ కంటి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్, జడ్పీ హైస్కూల్, పూడి రోడ్డుల వద్ద ఏర్పాటు చేసిన జర్మన్ షెడ్లు, క్యూ లైన్లు, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 ||

## సమస్యలు పరిష్కరించి

# అండగా నిలుస్తాం!

- **49వ రోజు ప్రజాదర్బార్‌లో లోకేష్ భరోసా**
- **ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరణ**
- **సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు**

**ఉండవల్లి, మహానాడు:**

ప్రజాదర్బార్ లో వచ్చే సమస్యలు పరిష్కరించి బాధితులకు అండగా నిలుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో 49వ రోజు ప్రజాదర్బార్ కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రిని కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలను విన్నవించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి నారా లోకేష్.. పలు సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో 19 ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న ఐటీ, మేనేజర్, ఏఈ, ఎంఐసీ, వర్క్ ఇన్ స్పెక్టర్లు, డీఈఓ, అటెండర్ల సర్వీసును గుర్తించి కాంట్రాక్ట్ బేసిక్ విధానంలోకి మార్చాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ కాంట్రాక్ట్ అం ఔట్ సోర్సింగ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధిలు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఐటీఐ సివిల్ కలిగి వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న వారిని ఖాళీగా ఉన్న ఏఈ పోస్టుల్లో మండల ఇంఛార్జ్ లుగా నియమించాలని కోరారు. ఫీల్డ్‌లో పనిచేస్తున్న వర్క్ ఇన్ స్పెక్టర్లకు, ఎంఐసీలకు ఎఫ్ టీఏ మంజూరు చేసేలా చర్యలు తీసుకువాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమాన పనికి సమాన వేతనం అందేలా చూడాలని విన్నవించారు.
- వైసీపీ పాలనలో అప్పటి మంత్రి విడదల రజినీ అండతో నాడు-నేడు పనుల్లో అవినీతికి బాధ్యుడిని చేసి అక్రమంగా సస్పెండ్ చేశారని, తన సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరించాలని పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన స్కూల్ అసిస్టెంట్ వి.వీరయ్య మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. నాడు-నేడు పనుల్లో అవినీతికి పాల్పడిన చిలకలూరిపేట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే.రత్నజ్యోతిని కాపాడేందుకు అప్పటి పల్నాడు డీఈవో కాగిత శ్యామూల్, నర్సరావుపేట ఎంఈవో ఎస్.నాగేశ్వరరావును విడదల రజినీ ప్రభావితం చేసి తనను బలిపశువును చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తన సస్పెన్షన్ పీరియడ్ ను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఆన్ డ్యూటీగా నమోదు చేసి జీతభత్యాలు చెల్లించాలని కోరారు.
- చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన వారికి త్వరితగతిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం ఏజెన్సీ ప్రాంత రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఏడేళ్ల క్రితం నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని, కొంతమంది దళారులు గిరిజనులను తప్పుదోవ పట్టించారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
- వైసీపీ అండతో తమ భూములను ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం సానిపాయ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల భూదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన గుగ్గిళ్ల చిన్నప్ప కుటుంబం వైసీపీ నేతల అండతో తమ భూముల సరి హద్దు రాళ్లను దౌర్జన్యంగా పెకలించి ఆక్రమించారని, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వే నిర్వహించిన తమ భూములను అప్పగించడంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని కోరారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాల మిత్రల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన గోపాల మిత్ర వ్యవస్థను వైసీపీ ఉద్దేశపూర్వకంగా నాశనం చేసిందని, ఏహెచ్‌ఏల నియామకానికి సంబంధించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడ్డారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గోపాలమిత్రల కోసం గత టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో 48ని తిరిగి అమలుచేయాలని కోరారు.
- విద్యుత్ శాఖలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. 2022 పీఆర్సీలో తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది బకాయిలు చెల్లించడంతో పాటు అనుభవాన్ని బట్టి కేడర్ ను మార్చాలని కోరారు.
- మంగళగిరి నియోజకవర్గంలోని కేఎల్ యూనివర్సిటీ నుంచి రేవేంద్రపాడు వరకు ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని గుండిమేడకు చెందిన సరిత విజ్ఞప్తి చేశారు. వారం క్రితం కేఎల్ యూనివర్సిటీ వరకు రోడ్డు మరమ్మతులు చేసి అనంతరం పనులు నిలిపివేశారన్నారు. ఈ మార్గంలో ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని, రాత్రి వేళల్లో ఎలాంటి రవాణ సౌకర్యం ఉండటం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
- వీధి లైట్లు కూడా ఏర్పాటుచేయకపోవడంతో ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని వివరించారు. గుండిమేడ పంచాయతీలో వీధిలైట్లు ఏర్పాటుచేయడంతో పాటు రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.






















జనం గుండె చప్పుడు


# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 ||


## రూ.14,999లకే జియో స్కూటర్!





**ముంబై:** మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాల జోరు పెరిగింది. పెట్రోల్ వెహికల్స్ బదులు ఎలక్ట్రిక్ వెహికల్స్ ఉపయోగించేవారు పెరుగుతున్నారు. టూ వీలర్ కంపెనీలు కూడా మార్కెట్ లో పోటీని తట్టుకోవడానికి ఈవీ లపై భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయి. ఎలక్ట్రిక్ వెహికల్స్ లో అతి తక్కువ ధరకు ముఖేష్ అంబానీ జియో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేయనున్నారు అంటూ పలు వార్తలు వచ్చాయి. వాటిలో నిజమెంతో ఇప్పుడు చూద్దాం. రిలయన్స్ కంపెనీ అడుగుపెట్టని రంగం లేదంటే అతిశయోక్తి కాదు. పెట్రోల్ బంకులతో మొదలై టెలికాం నెట్ వర్క్, కిరాణా మాల్స్, భూగర్భ గ్యాస్, ఎలక్ట్రానిక్స్, ఫోన్స్, ఇలా అనేక విభాగాల్లో రిలయన్స్ జియో దూసుకుపోతోంది.

ఇప్పుడు ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెట్లోకి కూడా రిలయన్స్ జియో పేరుతో అడుగుపెడుతోంది. త్వరలోనే తన కంపెనీ మొదటి స్కూటర్ ని లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ స్కూటర్ ఫీచర్స్, ధర తెలిస్తే మీరు నిజంగా ఆశ్చర్యపోతారు. ఇంత తక్కువ ధరకు అసలు స్కూటర్ ఎలా అమ్ముతారని అనుకుంటారు. జియో తన కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఇటీవల మార్కెట్ కి పరిచయం చేసింది. అయితే వినియోగదారులు చేతికి వచ్చే సరికి కొంత సమయం పడుతుంది. సుమారు 2025లో ఈ స్కూటర్ లాంచ్ అవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. జియో ఎలక్ట్రిక్ స్కూటర్ అనేక ఆకర్షణీయమైన ఫీచర్లను కలిగి ఉంటుంది. ఇది శక్తివంతమైన మోటారుతో వస్తుంది. దీని లిథియం-అయాన్ బ్యాటరీ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 75 నుండి 100 కి.మీ వరకు ప్రయాణించగలదు. జియో ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.14,999 నుండి రూ.17,000 వరకు ఉంటుందని అంచనా. ఇంత తక్కువ ధరకు మార్కెట్ లో ఏ ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మడం లేదు. ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ ధర.

ఈ స్కూటర్ యువతకు, మొదటిసారి ఎలక్ట్రిక్ స్కూటర్ వాడేవారికి ఇది అనుకూలంగా ఉంటుంది. ఆసక్తి కలిగిన కొనుగోలుదారులు ఈ స్కూటర్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితం. రిజిస్ట్రేషన్ తర్వాత కొనుగోలుదారులకు ఒక నంబర్ ఇస్తారు. దాన్ని తీసుకొని దగ్గర్లోని జియో స్టోర్ నుండి స్కూటర్‌ను డెలివరీ తీసుకోవచ్చు. అయితే, ఆన్ లైన్ లో స్కూటర్ బుకింగ్ ప్రాసెస్ ప్రారంభమైంది. కాని డెలివరీ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. 2025లో ఈ ఎలక్ట్రిక్ స్కూటర్లు వినియోగదారుల చేతికి అందవచ్చని తెలుస్తోంది.

## రైల్వే సమస్యలను పరిష్కరించండి

- ఏపీపై ప్రత్యేక దృష్టి సారించి, సహకారం అందించండి
- లోక్ సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు




**న్యూఢిల్లీ,మహానాడు:**

రైల్వే సవరణ బిల్లు - 2024 పై జరిగిన చర్చలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవ రాయలు పాల్గొని, ఈ బిల్లును స్వాగతించారు. ఈ బిల్లు ద్వారా దేశవ్యాప్తంగా రైలు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రాజెక్ట్ అమలును వేగవంతం చేసేలా స్వయంప్రతిపత్తిని వికేంద్రీకరించాలని కేంద్రాన్ని కోరారు. ఆంధ్రరాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలకు అనుసంధానం చేసే అమరావతి రైల్వే లైన్ ప్రాజెక్టుకు రూ. 2,245 కోట్లతో ఆమోదం తెలిపినందుకు కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

పల్నాడులోని ఆరు రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేర్చడాన్ని అభినందిస్తూ, వీటి పురోగతిని ముందుకు తీసుకుని వెళ్లాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు.. నడికుడి-శ్రీకాళహస్తి, కడప-బెంగళూరు, రేణిగుంట-గూడూరు, కోటిపల్లి-నర్సాపూర్ లైన్లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నరసరావుపేటలో స్టాపేజితో గుంటూరు - బెంగళూరు మధ్య వందే భారత్ కనెక్టివిటీని ప్రవేశపెట్టాలని, కోవిడ్ లాక్ డౌన్లో నిలిపివేయబడిన రైల్వే స్టాప్‌లను పునరుద్ధరించాలని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కోసం 24 రైల్వే అండర్‌పాస్‌లను ఓవర్‌పాస్‌లుగా మార్చడానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

పండ్లు, కూరగాయలకు 50% రవాణా సబ్సిడీతో పాటు, ఉద్యానవన ఉత్పత్తులకు కీలకమైన సేవ అయిన అనంతపురం నుండి న్యూఢిల్లీకి కిసాన్ రైలును పునరుద్ధరించాలని కోరారు. కోవిడ్‌లో నిలిపివేయబడిన సీనియర్ సిటిజన్ ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలని అభ్యర్థించారు.

## ఉపాధి హామీ పనుల అవకతలపై విచారణ జరిపించాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి చౌదరి



**నరసరావుపేట, మహానాడు:**

వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఉపాధి హామీ పనుల అవకతలపై విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుండి 2024 మధ్య కాలంలో నకరికల్లు మండలంలో ఉపాధి హామీ పథకంలో అనేక అక్రమాలు చేసి చేయని పనులకు కూడా బిల్లులు డ్రా చేసుకున్నారని ఆరోపించారు.

అదే విధంగా నకరికల్లు మండలంలో చదువుతున్న విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు కూడా ఉపాధి హామీ పనులకి వెళ్లారని చూపించి నకరికల్లు ఎంపీడీఓ, కింది స్థాయి సిబ్బంది పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలో జరిగిన ఉపాధి పనులపై పూర్తి స్థాయిలో సంబంధిత శాఖ విచారణ జరిపించాలని అన్నారు. అదే విధంగా గతంలో జరిగిన పనులపై విచారణ పూర్తి చేశామని పనుల్లో ఎక్కడా ఒక్క అవినీతి కూడా జరగలేదని అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం చాలా సిగ్గుచేటని మండిపడ్డారు.

## రైతుల నుండి నిరంతరం ధాన్యం కొనుగోలు జరగాలి

- పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించాలి
- నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి:** రైతుల నుండి ధాన్యం కొనుగోలు క్రమం తప్పకుండా జరగాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న సమస్యలు సాకుగా చూపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో అధికారులతో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు.

ఏ ఒక్క చోటా ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట ఉత్పన్నం కాకూడదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావని అన్నారు. నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా చక్కదిద్ది రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన నెలకు కూడా ధాన్యం డబ్బులు రైతులకు అందేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతులు ఖాతాల్లో వేస్తున్నామని, దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. ధాన్యం సంచుల సమస్యలు కూడా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.

గత ప్రభుత్వం గతేడాది 71,002 మంది రైతుల నుండి 4,43,904 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా....ఈ యేడాది ఇప్పటి వరకు 1,30,580 మంది రైతుల నుండి 9,14,680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలోనే డబ్బులు రైతులకు అందించామని అధికారులు వివరించారు.

## కర్నూలులో హైకోర్టుబెంచ్ ఏర్పాటు వేగవంతం

- న్యాయశాఖ కార్యదర్శితో మంత్రి ఫరూక్ సమీక్ష



**అమరావతి,**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మాణంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

## ఏ ఒక్క రైతు అధైర్యపడవద్దు...

## కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎక్కడా సమస్యలు రానివ్వం
- చివరి బస్తా వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- ప్రతి బస్తాకు కనీస మద్దతు ధర చెల్లించే బాధ్యత తీసుకుంటాం
- 24 గంటల్లో 93 శాతం రైతుల ఖాతాల్లో డబ్బు జమ
- మిల్లర్లు పొరపాట్లకు తావు లేకుండా చూడాలి
- అవకతవకలకు పాల్పడే మిల్లర్లను బ్లాక్ లిస్టులోకే...
- దళారులపై క్రిమినల్ చర్యలు
- వచ్చే ఖరీఫ్ సీజన్‌కి కేంద్రం నిధులతో ప్రభుత్వ డ్రయ్యర్లు
- అవనిగడ్డ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అవనిగడ్డ, మహానాడు:**

రైతు పండించిన చివరి బస్తా వరకు కొనుగోలు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రతి బస్తాకు కనీస మద్దతు ధర చెల్లించే కొనుగోలు చేసే బాధ్యతను తీసుకుంటుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు. మిల్లర్లు రైతులకు ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. కనీస మద్దతు ధర వ్యవహారంలో అవకతవకలకు పాల్పడితే సహించమని హెచ్చరించారు. మిల్లర్ల వద్ద మోసం జరిగిందని తెలిస్తే అలాంటి వారిని బ్లాక్ లిస్టులో పెడతామన్నారు.

వాతావరణ పరిస్థితులను అడ్డుపెట్టుకుని కొంత మంది దళారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని, కనీస మద్దతు ధర కంటే తక్కువ చెల్లించి కొనుగోలు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోళ్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపారు. చల్లపల్లి, ఘంటసాల మండలాల పరిధిలో స్థానిక శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ తో కలిసి రోడ్లపై ఆరబోసిన ధాన్య రాసుల వద్ద రైతులతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం అవనిగడ్డలో ధాన్యం కొనుగోళ్లపై రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించాం. ఇక్కడ రైతాంగం ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వానికే ధాన్యం అమ్మేందుకు వేచిచూస్తున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా 40 రోజులపాటు సాగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ మూడు రోజుల్లో చేపట్టాల్సి రావడంతో కొంత మేర ఇబ్బందులు తలెత్తాయి.

ఆ ఇబ్బందులన్నింటినీ అధిగమించి రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే ప్రక్రియ ప్రారంభించాం. రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే డబ్బు వారి ఖాతాల్లో జమ అయిపోతుంది. 24 గంటల్లో 93 శాతం రైతులకు డబ్బు వారి ఖాతాల్లో పడిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ. 2,800 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఒక్క కృష్ణా జిల్లాలోనే లక్షా 24 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎక్కడా పొరపాటు లేకుండా రైతుకు అండగా నిలబడుతుంది. రైతుని రాజు చేయడమే లక్ష్యంగా మేమంతా పని చేస్తామన్నారు.

### తొలిసారి కౌలు రైతులకు ఈ క్రాఫ్ నమోదు సౌకర్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అండగా నిలబడాలన్న



లక్ష్యంతో ముందుకు వెళ్తుంది. గత ప్రభుత్వం రూ. 11 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లింది. ఒక్క పౌరసరఫరాల శాఖలోనే రూ. 41,150 కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమమే రైతులకు అండగా చేపట్టాం. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం ఏ మిల్లుకు తీసుకువెళ్లాలనేది రైతు చేతిలో ఉండేది కాదు. సుదూర ప్రాంతాలకు ధాన్యాన్ని సొంత ఖర్చులతో తరలించి మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఉండేవి. అలాంటి ఇబ్బందులను అధిగమించి రైతే మిల్లర్ ను ఎంచుకునే వెసులుబాటు కూటమి ప్రభుత్వం కల్పించింది.

కనీస మద్దతు ధర రూ. 1725కి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. కొంత మంది దళారులు వర్షాలు వచ్చాక రైతులను మభ్యపెట్టి రూ. 1400 కి కొనే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. తేమ శాతం కూడా కొంచెం అటూ ఇటుగా ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని ఆదేశించాం. 24 గంటల్లోనే సొమ్ము చెల్లిస్తుంది. కొంత మంది రైతులకు ధాన్యం అమ్మిన 8 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బు జమ అయిపోతోంది. ఈ విషయంలో చాలా మంది రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పని చేస్తుంది. రైతులకు అండగా ఉంటుంది. 7337359375 కి హాయ్ పెట్టి రైతు నేరుగా ధాన్యాన్ని అమ్ముకోవచ్చు. ఈ ప్రాంతంలో పండే బీపీటీ 1262తో పాటు కొన్ని నంబర్ల గురించి ఆందోళన ఉంది. ఉదయం అధికారులతో సమీక్షించి రకంతో సంబంధం లేకుండా ప్రతి గింజా రైతు నుంచి కొనుగోలు చేయాల్సిందేనని ఆదేశాలిచ్చామన్నారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీవో కె. స్వాతి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ డెరెక్టర్ బోడపాటి శివదత్, జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, స్థానిక అధికారులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.






## ఏపీలో నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం

- వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో ముఖ్యభూమిక
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి పెద్దపీట
- రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయం.. అమరావతిలో నాబార్డ్ కు ఐకానిక్ భవనం
- కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం
- గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైంది
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**విజయవాడ, మహానాడు:**

గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా రుణ ప్రణాళిక, పర్యవేక్షణ, అభివృద్ధి, వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్ లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని మంత్రి పయ్యావుల కేశవ్, నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి లతో కలిసి అచ్చెన్నాయుడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతిలో నిర్మించే నాబార్డ్ శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించామని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా అన్నిరకాల సదుపాయాలతో ఒక ఐకానిక్‌లా నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొస్తామని, కౌలు రైతులను ఆదు కునేందుకు ప్రత్యేక చట్టం అమలు చేస్తామన్నారు. ఫిషరీస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటా మని, ఎగుమతులను మరింత ప్రోత్సహిస్తామన్నారు. డ్రోన్లతో వ్యవ సాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. నాబార్డ్, బ్యాంకింగ్ సెక్టార్ ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాబార్డు సహాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందని, నాబార్డ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను బలోపేతం చేయడానికి మరియు సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, స్వయం ఉపాధిని పెంపొందించడం, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు.

నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి మాట్లాడుతూ.. నాబార్డు ద్వారా సహాయం అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. నాబార్డు సంబంధిత శాఖలు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీలతో నిరంతరం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం మరియు ఆర్థిక సమ్మిళితం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందంజలో ఉంటారన్నారు.

నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్ మాట్లాడుతూ.. గ్రామీణ భారతానికి సేవ చేయడంతో పాటు వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సుకు నాబార్డ్ తన నిబద్ధతను నెరవేరుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, సహకారశాఖ సెక్రటరీ ఎ.బాబు, ప్రభుత్వ కార్యదర్శి డి.రొనాల్డ్ రోస్, రిజర్వ్ బ్యాంక్ ఆఫీసర్స్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, సహకారశాఖ సెక్రటరీ ఎ.బాబు, ప్రభుత్వ కార్యదర్శి డి.రొనాల్డ్ రోస్ లను నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి పొందూరు ఖాదీ కండువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## 'కాకినాడ కేసు'లో జగన్ రెడ్డిని ప్రధాన నిందితునిగా చేర్చాలి

- గాదె వెంకటేశ్వరావు

**గుంటూరు, మహానాడు:** కాకినాడ పోర్టులో పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ప్రధాన నిందితునిగా చేర్చాలని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. పురాణాలలో యజ్ఞ యాగాదులు చేస్తుంటే రాక్షసులు వచ్చి ఏ విధంగా చెడగొట్టేవారో ఇప్పుడు వైసీపీ నాయకులు చూస్తుంటే అలానే అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఒక పక్కన ప్రభుత్వం గత ప్రభుత్వం వారు చేసిన అప్పులను సరిచేసుకుంటూ, రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా నడిపించే విధంగా అడుగులు వేస్తుంటే, వైసీపీ నాయకులు మాత్రం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టు సందర్శన విషయంపై అంబటి రాంబాబు, పేర్ని నాని చేసిన వృథా ప్రేలాపనలు మానుకోవాలని హితవు పలికారు. కావాలని అబద్దాలు పలికే వాళ్ళని ఏం చేయలేమని అన్నారు. స్మగ్లింగ్ జగన్ రెడ్డి ప్రోత్సాహంతో జరిగిందని,




ఈ కేసులో ఆయనను ప్రధాన నిందితునిగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, జనసేన నాయకులు మధులాల్, ఎడ్ల వెంకటేశ్వరరావు, డొంకెన మురళి, గోపిషెట్టి సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 05, డిసెంబర్ 2024 ||



## హైదరాబాద్‌లో 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్

ప్రపంచంలోని వివిధ జాతులు, భాషలు, సంస్కృతులు, భావోద్వేగాలను తెలుసుకునేందుకు ఫిల్మ్ ఫెస్టివల్స్ ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వక్తలు అన్నారు. 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్ ఫిలిం క్లబ్ నిర్వహణలో.. డిసెంబర్ 6 నుండి 15 వరకు పది రోజులపాటు హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో జరగనున్నది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సారధీ స్టూడియోస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో




పాల్గొన్న తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ భాషలకు చెందిన ఫిల్మ్ ఫెస్టివల్స్ రెగ్యులర్ గా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటివాటికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకం. ఎలాంటి వాటికి సహకారం అందించాలన్న ఆలోచన తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ చేస్తే బావుంటుంది అని అన్నారు.



## చిరు, నాని, శ్రీకాంత్... వాట్ ఏ కాంబినేషన్

గొప్ప విజన్ తో స్క్రిప్ట్‌లను ఎంచుకునే అసాధారణ సామర్థ్యం గల మెగాస్టార్ చిరంజీవి, తన ప్రముఖ కెరీర్‌లో ప్రతిభావంతులు, డెబ్యూటెంట్ ఫిల్మ్ మేకర్స్ తో పనిచేశారు. ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్స్ ని గుర్తించి, వారి ఎదుగుదలకు దోహదపడం మెగాస్టార్ స్పెషాలిటీలో ఒకటి. చిరంజీవి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ మెగాస్టార్‌కి వీరాభిమాని అయిన అత్యంత ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేస్తున్నారు. ఇది ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. తొలి చిత్రం దసరాతో భారీ బ్లాక్‌బస్టర్‌గా ఇచ్చిన దర్శకుడు, భారీ కమర్షియల్ విజయాన్ని సాధించడమే కాకుండా, అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకుని ప్రశంసలు పొందారు. నేడు అధికారికంగా ఈ ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేశారు. శ్రీకాంత్ ఒదెల, మెగాస్టార్ తో తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో ఈ కొలాబరేషన్ మరో స్థాయికి చేరింది. నేచురల్ స్టార్ నాని అనానిమస్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. నేడు విడుదలైన అఫీషియల్ పోస్టర్ చిరంజీవి పాత్ర ఇంటెన్స్ తెలియజేస్తూ సినిమా పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. పోస్టర్‌లోని అద్భుతమైన ఎరుపు రంగు థీమ్ కథకు ప్రధానమైన వైలెన్స్ ని సూచిస్తుంది. He finds his peace in violence అనే కోట్ చిరంజీవి పోషించబోయే ఫెరోషియస్ స్ట్రాంగ్ క్యారెక్టర్ ని తెలియజేస్తోంది.

## ఆదిత్య 999 మ్యాక్స్‌ని అనౌన్స్ చేసిన నందమూరి బాలకృష్ణ



లెజెండరీ యాక్టర్ నందమూరి బాలకృష్ణ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు చిరునామా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన 1991 సైన్స్ ఫిక్షన్ 'ఆదిత్య 369' బాలకృష్ణ ఐకానిక్ చిత్రాలలో ఒకటి. శ్రీ కృష్ణ దేవరాయలుగా బాలకృష్ణ పాత్ర ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. ఈ చిత్రం ఎవర్ గ్రీన్ క్లాసిక్. ఒక ఎక్సయిటింగ్ డెవలప్‌మెంట్ లో డిసెంబర్ 6, 2024న ప్రసారం కానున్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ సందర్భంగా బాలకృష్ణ ఆదిత్య 369కి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఆదిత్య 999 మ్యాక్స్ పేరుతో ఈ సీక్వెల్ అఫీషియల్ గా వర్క్ లో వుంది, ఈ మోస్ట్ అవైటెడ్ టైమ్-ట్రావెల్ సాగాలో నెక్స్ట్ చాప్టర్ కోసం అభిమానుల్లో ఎక్సయిట్‌మెంట్ ని క్రియేట్ చేసింది. ఆదిత్య 999 మ్యాక్స్‌లో బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్ లో నటించనున్నారు. బాలకృష్ణ స్క్రిప్ట్‌లో నిమగ్నమై ఉన్నారు. సీక్వెల్ మోడరన్ సినిమాటిక్ ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ లెగసీని ముందుకు తీసుకెళుతోంది.

## 'వికటకవి' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు



డిఫరెంట్ కంటెంట్‌తో వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఓటీటీ జీ5. ఈ మాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ 'వికటకవి' నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ అవుతోన్న సంగతి తెలిసిందే. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి. ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దీనికి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సిరీస్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో... దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ "'వికటకవి' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సిరీస్ అప్పుడే 100 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను రీచ్ కావటం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ జర్నీలో నాకు అండగా నిలిచిన జీ5 టీమ్‌కు థాంక్స్. అలాగే మా రైటర్ తేజగారికి, నా టీమ్‌కు థాంక్స్. వికటకవి సిరీస్‌ను డైరెక్ట్ చేయాలనుకున్నప్పుడు మేకర్స్ అనుకున్న ఔట్‌పుట్‌ను ఎక్కడా తగ్గనీయకుండా అనుకున్న బడ్జెట్‌లో సిరీస్‌ను పూర్తి చేయటానికి అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమాటోగ్రాఫర్ షోయబ్, ఎడిటర్ సాయిబాబుగారు, కాస్ట్యూమ్ డిజైనర్ గాయత్రి, ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్, వి.ఎఫ్.ఎక్స్ నాగుకి అందరికీ థాంక్స్" అన్నారు.

## 'యుఫోరియా' సెకండ్ షెడ్యూల్ ప్రారంభం

వైవిధ్యమైన, హిట్ సినిమాలకు పెట్టింది పేరైన బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ ప్రస్తుతం యూత్‌ఫుల్ సోషల్ డ్రామా 'యుఫోరియా'తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దురాగతాలపై తెరకెక్కుతోన్న సినిమా అని అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరిలోనూ సినిమా ఆసక్తి మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన మూవీ గ్లింప్స్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. రీసెంట్‌గా ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయ్యింది. అదే యుఫోరిక్ ఎనర్జీతో మేకర్స్ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన స్పెషల్ అప్‌డేట్ ఇస్తూ సెట్స్ నుంచి ఓ స్పెషల్ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో ఎవర్‌గ్రీన్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ సెట్స్‌లో మనకు కనిపించారు. ఆమె మేకప్ వేసుకోవటం, షూటింగ్‌లో పాల్గొనటం వంటి సన్నివేశాలను మనం ఆ వీడియోలో చూడొచ్చు. ఆమె రాకతో ఆ సెట్స్‌కు మరింత



ఉత్సాహం వచ్చింది. ఈ గ్లింప్స్ వీడియోలో వెర్సటైల్ డైరెక్టర్ గుణశేఖర్‌గారిని మనం గమనించవచ్చు. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే.

## ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను



'నిర్మాతగా జర్నీ స్టార్ట్ చేసిన 25 ఏళ్ళు అయ్యింది. ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది వండర్ ఫుల్ జర్నీ. ఇది నాకు 57వ బర్త్ డే. 2015 లో గంగ రిలీజై సూపర్ హిట్ అయ్యింది. తర్వాత సినిమా చేయలేదు. మళ్ళీ ఏప్రిల్ నుంచి ప్రాజెక్ట్స్ స్టార్ట్ చేస్తున్నాను"అన్నారు ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్. నిర్మాతగా ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్ గా 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు బెల్లంకొండ సురేష్. అలాగే గురువారం (డిసెంబర్ 5) ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులు సమావేశంలో తన సినీ జర్నీ గురించి, చేయబోయే ప్రాజెక్ట్స్ గురించి పనులు విశేషాల్ని పంచుకున్నారు.

### నిర్మాతగా 25 ఏళ్ళు జర్నీ ఎలా అనుభూతిని ఇచ్చింది ?

ఇది వండర్ ఫుల్ జర్నీ. 25 ఏళ్లలో 38 సినిమాలు చేశాను. ఈ జర్నీ పట్ల చాలా హ్యాపీగా వున్నాను. కీర్తి ప్రతిష్టలు ఇండస్ట్రీలోనే సంపాదించుకున్నాను. శ్రీహరితో సాంబయ్య సినిమాతో సక్సెస్ ఫుల్ గా జర్నీ స్టార్ట్ చేశాను. ఆ సినిమా 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీహరి గారు మన మధ్య లేకపోవడం చాలా బాధకరంగా వుంది. తన మంచి నటుడే కాదు గొప్ప వ్యక్తి.

### ఈ బర్త్ డే స్పెషల్ ఏమిటి ?

ఏప్రిల్ నుంచి మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేస్తున్నాను. ఫస్ట్ మా అబ్బాయితో స్టార్ట్ చేస్తున్నాను.

### 9ఏళ్లు గ్యాప్ రావడానికి కారణం ?

పిల్లలు బయట సినిమాలు చేస్తున్నారు. అందుకే గ్యాప్ ఇవ్వాల్సి వచ్చింది. పెద్ద అబ్బాయి కెరీర్ సెట్ అయ్యింది. చిన్నబ్బాయి సెట్ చేసుకుంటున్నాడు. రెండు మంచి ప్రాజెక్ట్స్ వచ్చాయి. వాటితో తను కూడా సెట్ అయిపోతాడు. ఏప్రిల్ లో ఇద్దరి అబ్బాయిలు ప్రాజెక్ట్స్ స్టార్ట్ అవుతాయి. త్వరలోనే ఆ ప్రాజెక్ట్స్ గురించి పూర్తి వివరాలు చెబుతాను. పెద్ద అబ్బాయి శ్రీనివాస్ ప్రస్తుతం నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. టైసన్ నాయుడు, సాహూతో సినిమాలు జరుగుతున్నాయి. గరుడన్ కి రిమేక్ గా చేస్తున్న సినిమా క్రిస్మస్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. కోడిరామకృష్ణ గారి అల్లుడు నిర్మాణంలో చేస్తున్న సినిమా మ్యాసీవ్ బడ్జెట్ ఫిల్మ్. దానికి చాలా సీజీ వర్క్ వుంటుంది. అది చాలా పెద్ద సినిమా. చాలా ఓపికగా చేస్తున్నారు.

### తొమ్మిదేళ్ళు గ్యాప్ తీసుకున్నారు కదా.. ప్రొడక్షన్ లో ఎలాంటి మార్పులు వచ్చాయి ?

నేను ప్రొడక్షన్ లోనే వున్నాను. హిందీ ఛత్రపతి నేనే ఎక్జిక్యూట్ చేసి ఇచ్చాను. ప్రొడక్షన్ లో అప్పటికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి.

### మీకు అగ్ర నిర్మాత అనే పేరు తీసుకొచ్చిన సినిమా ఆది. మళ్ళీ ఎన్టీఆర్ తో కాంబినేషన్ సెట్ అయ్యే ఛాన్స్ ఉందా ?

అది మన చేతిలో లేదు కదా. అన్ని సెట్ అవ్వాలి. నేను అందరితో టచ్ లో వున్నాను. వినాయక్ తో డైలీ మాట్లాడుతుంటాను. లాగే పూరి జగన్నాథ్ అంటే నాకు చాలా ఇష్టం.

## నిధి సర్‌ప్రైజ్



రెబెల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్ లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధి అగర్వాల్‌కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు.

ప్రభాస్ తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్‌లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్ లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్ తో రీసెంట్ గా ఓ సెల్ఫీ తీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తానని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్ కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్స్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకులకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144